మహిళలు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మహిళలు పోటీ తత్వాన్ని అలవర్చుకోవడం ద్వారా రండి రంగాలలో ప్రగతి సాధిస్తారని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్యోదయ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లోనూ తగిన ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు .అనంతరం బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో సూర్యోదయ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 14 జనవరి 2023

శ్రీనివాస్‌కు సన్మానం


నవతెలంగాణ-ఆలేరుటౌన్



సినారె సాహిత్యంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ తరపున డాక్టరేట్ పొందిన ప్రముఖ కవి ,జర్నలిస్ట్, సాహితీవేత్త తిరునగిరి శ్రీనివాస్‌ను శుక్రవారం పురపాలక చైర్మెన్ వస్పరి శంకరయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ లాంటి మేధావులు ఆలెరులో ఉండటం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో 3 వ వార్డు కౌన్సిలర్ బేతీ రాములు, ఆడేపు బాలస్వామి, మాజీ ఇంచార్జ్ సర్పంచ్ దాసి సంతోష్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్,సీసా ప్రవీణ్, అందే భాను , సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సిరుల భోగి





- చెడును కాల్చేద్దాం.. మంచిని ఆహ్వానిద్దాం
- రేపు సంక్రాంతి.. ఎల్లుండి కనుమ

నవతెలంగాణ-నల్గొండ

పచ్చటి పంటలు.. పడుచుల ఆటలు.. ఊరూరా భోగి మంటలు.. వాకిళ్లకు రంగుల సింగారాలు.. తెలుగు లోగిళ్ల వెలుగు పూలై విరిసే సంక్రాంతి సంబురాలు రానే వచ్చాయి. మూడు రోజుల పాటు ఇంటిల్లిపాది వైభవంగా జరుపుకునే వేడుకలు నేడు ఆరంభం కానున్నాయి. శనివారం భోగి పండుగను జరుపుకునేందుకు సకలజనులు సిద్ధమయ్యారు. సంక్రాంతి పండుగను మూడు రోజుల పాటు జరుపుకుంటారు. తొలి రోజు భోగి, రెండవ రోజు ఆదివారం సంక్రాంతి. ఆఖరు రోజు సోమవారం కనుమ పండుగగా జరుపుకుంటాం. ముగ్గుల మీద గొబ్బెమ్మలు, పిండికొమ్మలు పెట్టి వసుపు కుంకుమలు చల్లుతారు. వేకువజామునే హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, వీనులవిందు చేస్తాయి. భోగి రోజు గోదాదేవి కల్యాణం కమనీయంగా జరిపిస్తారు. అత్తవారింటికి కొత్త అల్లుళ్లు వచ్చి రాచమర్యాదలు అందుకుంటారు.

భోగ భాగ్యాల భోగి...

ఇంట్లోని పురాతన వస్తువులను భోగి మంటల్లో వేస్తారు. భోగి రోజున తెల్లవారు జామున పిల్లలకు తలారా స్నానం చేయించి భోగి పండ్లను పోస్తారు.

.అందాల లోగిలి.. ఆరోగ్యదాయిని

ముగ్గు ఆచారం..ఇంటికి అందం...అంతకు మించి ఇంటిల్లిపాదికీ ఆరోగ్యప్రదం. అందుకే కంప్యూటర్ యుగంలోనూ మగువలు ముగ్గులు వేసే సంప్రదాయాన్ని మరువలేదు. ఈ ధనుర్మాసంలో సంక్రాంతి సీజన్‌లో ఏ వీధి చూసినా నయనానందకరమైన ముగ్గులు మంత్రముగ్ధుల్ని చేస్తుంటాయి. పక్కింటి వాళ్లకంటే మన ముగ్గే బాగుండాలన్న పోటీతత్వం మహిళల్లో కనిపిస్తుంటుంది. రంగవల్లులను వేయడం తమ సృజనాత్మకతకు పరీక్షగా భావిస్తుంటారు. సంక్రాంతి నేపథ్యంలో ముగ్గు వేయడం వల్ల కలిగే ఆరోగ్యం, ఆనందం అంతా ఇంతా కాదు.

రైతుల పండుగ కనుమ

భోగి, సంక్రాంతి పండుగల తర్వాత రోజు జరుపుకునే పండుగ కనుమ. దీనిని రైతులు ఘనంగా జరుపుకుంటారు. పశువులను అలంకరించి గోప్రదక్షిణం చేస్తారు. ఆ రకంగా వాటి రుణాన్ని తీర్చుకున్నట్లు భావిస్తారు. గ్రామ దేవతలకు నైవేద్యాలు పెడుతారు. కొత్త ధాన్యాలతో పొంగలి వండి దేవుడికి ప్రసాదంగా నివేదిస్తారు. కనుమ రోజు గ్రామీణ ప్రాంతాల్లో ఎడ్ల బండ్లతో ఊరేగిస్తారు.



ప్రజా పోరాటాలే అమరులకు నిజమైన నివాళి

- బీజేపీకార్యాలయాలుగా మారిన గవర్నర్ కార్యాలయాలు
- దేశంలోబీజేపీని ఓడిస్తేనే... దేశ భవిష్యత్తు
- 18న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ సభకు వామపక్షాల మద్దతు
- రోడ్డ అంజయ్య స్మారక స్థూపావిష్కరణలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక సూత్రాలను ధ్వంసం చేస్తుంది. లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థలపై దాడి చేస్తుంది. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను పార్లమెంటు సాక్షిగా అమలు చేసే కుట్ర చేస్తుందని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రోడ్డ అంజయ్య స్మారక స్థూపాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రోడ్డ అంజయ్య రామన్నపేట తాలూకాలో పార్టీ ఉద్యమాన్ని విస్తరించడానికి కృషి చేశారని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు అమరవీరులకు నిజమైన నివాళిని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని, అంబానీలో ఆస్తులు పెంచడం కోసమే కేంద్రంలోని నరేంద్ర మోడీ చేస్తుందని ఎద్దేవా చేశారు. మనవాద సిద్ధాంతాన్ని అమలు చేస్తూ మహిళలపై అత్యాచారాలను బిజెపి పాలిత రాష్ట్రాల్లో పెంచి పోషిస్తుందని తెలిపారు. దళిత, గిరిజనులపై బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దాడులు పెరిగాయని అన్నారు. గవర్నర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో హక్కులను నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలు రాస్తుందని విమర్శించారు. బీజేపీ యేతర ప్రభుత్వాలపై కక్ష సాధింపుకు గవర్నర్లను ఉపయోగించుకోవడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ దేశంలో అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. రాజ్యాంగ భావజాలాన్ని అన్ని రకాలుగా జోపించే ప్రయత్నం చేసే కుట్రను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 18న బిఆర్ఎస్ నిర్వహించే బహిరంగ సభకు మద్దతు తెలిపాయని అన్నారు. ఈ బహిరంగ సభ దేశంలోని పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభ ద్వారా బిజెపి చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. బిజెపిని ఓడిస్తేనే దేశ భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. మాటలతో కాకుండా ప్రజా సమస్యలపై ప్రజల సమీకరించి పోరాటాలు చేసినప్పుడే బిజెపిని ఓడించడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటాలే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అంతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనుగంటి వెంకటేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు యండి.పాషా,బూరుగు కృష్ణారెడ్డి,దొడ యాదిరెడ్డి,సిర్పంగి స్వామి,పగిల్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ,మాజీ సింగిల్ విండో చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పియస్ఎం జిల్లా కార్యదర్శి వి.ముత్యాలు,నాయకులు తడక మోహన్,గుంటోజు శ్రీనివాస చారి,రాగిరు కిష్టయ్య,బొజ్జ బాలయ్య,బోయ యాదయ్య,ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేష్,మాజీ సర్పంచ్ భీమిడి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కందాల రవీందర్ రెడ్డి, బద్దం అంజయ్య,సీనియర్ నాయకులు చిట్యాల బుచ్చిరెడ్డి,శాఖ కార్యదర్శి అంతటి అశోక్,రత్నం శ్రీకాంత్, బోయ బాల నరసింహ కడగంచి రాజేష్,రొడ్డ భగత్,శివ కుమార్,మధు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలపై ...

సమరశీల పోరాటాలు

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలకు సన్నద్ధమ్ కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో తెలంగాణ రైతు సంఘం జిల్లా విస్తృతా సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు విరేపల్లి వేంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జూలకంటి రంగారెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని, రైతుల రుణాలన్నీ ఏకకాలంలో రుణమాఫీ చేయాలని, పేద రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తుల వారికి నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జనవరి 26న దేశవ్యాప్త పిలుపులో భాగంగా ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, రైతు సంఘం నాయకులు ముద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, నరసింహ, అశోక్‌రెడ్డి, రాంరెడ్డి, మంగారెడ్డి, కుమ్మం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

వేములపల్లి : అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించి తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జూలకంటి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం విస్మరించాయన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఉమ్మడి వేములపల్లి మండలంలో మొల్కపట్నం, ఆగామోత్కూర్, బొమ్మకల్, సల్కునూర్ తదితర గ్రామాల్లో భూములు కొనుగోలు చేసి లబ్దిదారులను ఎంపిక చేసి పట్టా సర్టిఫికేట్లు అందజేశారన్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం వాటిని పంపిణీ చేయకుండా రకరకాల కారణాలు చెపుతూ కాలం వెల్లదీసి చివరికి పట్టాలు రద్దు చేశారన్నారు. కొన్ని చోట్ల కొంత భూమిని ప్రభుత్వ అవసరాల కోసం వాడుకోగా మిగిలిన భూములు ఆక్రమణకు గురవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం నిరుపేదలను గుర్తించి లబ్దిదారులకు వెంటనే ప్లాట్లు చేసి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. నిర్మించిన డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను పట్టా సర్టిఫికెట్లు అందజేసిన నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పేదల పట్ల నిర్లక్ష్యం వస్తే భవిష్యత్తులో ప్రజా పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, చల్లబట్ల చైతన్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, వ్యవసాయ కార్మిక నాయకులు రమేష్, బిక్షం, వెంకటయ్య, సైదులు, గోపి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



టీచర్ మల్లికార్జున్ పై దాడికి పాల్పడిన దుండగులను అరెస్టు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట




నిజామాబాద్ జిల్లా కోటగిరి జడ్పీ హైస్కూల్ టీచర్ మల్లికార్జున్ పై జరిగిన దాడి అమానుషమని, దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వినాయక చవితి పండుగకు చందాను ఇవ్వడానికి నిరాకరించాడనే కారణంతో ఉపాధ్యాయుడిని అవమానించి దాడి చేయడాన్ని ప్రజలు, ప్రజాసంఘాలు ,ప్రజాతంత్ర వాదులు, సామాజిక సంఘాలు, రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్న బావ ప్రకటన స్వేచ్ఛ ను అందిస్తున్న ప్రాథమిక హక్కు ఆర్టికల్ 19(1) ఆటంకం కలిగించే విధానాలను ఖండిస్తున్నామన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛ కు విఘాతం కలిగించే విధంగా మతోన్మాదులు దాడులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. మరోపక్క ఉపాధ్యాయుని కులం పేరుతో దూషిస్తూ బలవంతంగా గుడిలో బొట్టు పెట్టించి అవమానించేలా గ్రామ వీధుల్లో ఊరేగించి నాగరిక చర్యలకు పాల్పడిన ఆర్ఎస్ఎస్ ,బిజెపి మతోన్మాద చర్యలు దుర్మార్గమైనవని, రాజ్యాంగ వ్యతిరేకమైనవని పేర్కొన్నారు.

పండగ వేల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- రాజేంద్రప్రసాద్, ఎస్పీ

నవ తెలంగాణ- సూర్యాపేట



పండుగ వేళ ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో వాహనాలను నెమ్మదిగా నడపాలని, వేగంగా వెళ్లవద్దని, నిర్లక్ష్యం విడాలని ప్రమాదాలకు దూరంగా ఉంటూ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. పండుగ వేళ చిన్న చిన్న ఆటల పోటీలు, పాటల పోటీలు ముగ్గుల పోటీలు లాంటివి నిర్వహించుకునేవారు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. తగాదాలు, గొడవలు పెట్టుకోవద్దని కోరారు. బెట్టింగులు, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిషేధించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 24 గంటలు పోలీసులు అందుబాటులో ఉంటారని, నిత్యం తనిఖీలు నిర్వహిస్తారని, బ్లూ, పెట్రోల్ కార్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తారని స్పెషల్ బ్రాంచ్ టీమ్స్ మఫ్టీ టీమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అత్యవసర సమయాల్లో పోలీసు వారి సేవలను ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. సెలవుల దృష్ట్యా చలి వాతావరణ పరిస్థితుల అదృష్ట పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు, వాహనాలు పిల్లలకు ఇవ్వద్దన్నారు. యువత ఆదర్శంగా ఉండాలని కోరారు.నివాసాలకు తాళం పెట్టి దూరప్రాంతాలకు పండగ నిమిత్తం వెళ్లేవారు ఇండ్లలో విలువైన ఆభరణాలు నగదు ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇరుగు పొరుగు వారికి, స్థానిక పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నది

మొదటగా ఆంధ్రప్రదేశ్ ప్రజలే

- తెలంగాణ వెలుగులు కర్ణాటక, మహా రాష్ట్ర ను దాటి గుజరాత్‌ను తాకాయి
- దేశ వ్యాప్తంగా కేసీఆర్ కు వస్తున్న మంచి పేరు సహించలేక నే మోడీ కుట్రలు
- కేసీఆర్ పై ఉన్న కోపం తోనే తెలంగాణకు మోడీ అన్యాయం,
- ఖమ్మంలో 18 న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తో దేశ వ్యాప్తంగా కేసీఆర్ మ్యానియా,

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

దేశంలోలో కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నది మొట్ట మొదటగా ఆంధ్రప్రదేశ్ ప్రజలే అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక సమంగలి ఫంక్షన్ హాల్లో జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఎనిమిదేండ్ల పాలన లో జరిగిన అభివృద్ధిని చూసి అక్కడి ప్రజలే కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారన్నారు.చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ఐదేండ్ల సమయం చాలు అని దేశ ప్రజలకు నిరూపించిన నాయకుడు గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణలో రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ , వంటి పథకాలతో వెలిగిపోతున్న తెలంగాణ వెలుగులు కర్ణాటక, మహా రాష్ట్ర ను దాటి గుజరాత్ ను తాకాయన్నారు. దేశ వ్యాప్తంగా తెలంగాణ పథకాల గురించే రైతులు, బడుగు బలహీనవర్గాల ప్రజలు చరిచుకుంటున్న నేపథ్యం లో కేసీఆర్ కువస్తున్న మంచి పేరు సహించలేకనే మోడీ, షా కుట్రలు పన్నుతున్నారని మండి పడ్డారు.కేసీఆర్ పై ఉన్న కోపం తోనే తెలంగాణ కు మోడీ అన్యాయం చేస్తున్నారన్నారు.దేశచరిత్ర లో మోడీవంటి దేశ ద్రోహ పూరితమైన ప్రభుత్వం ఏనాడూ లేదన్నారు. పరిపాలన లో తనను తాను నిరూపించుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ మాత్రమే అని అన్నారు. 25ఏండ్ల డబుల్ ఇంజిన్ పాలన లో గుజరాత్ ప్రజలకు , 9ఏండ్ల వాళ్ళ పాలన లో దేశ ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు.అధానీ, అంబానీ ల కోసమే డబుల్ ఇంజిన్ సర్కార్‌లు పనిచేస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్‌కు ఉన్న జన బలం క్రింద మోడీ లెక్క కాదని ఎద్దేవా చేశారు. యావత్ భారత దేశ రైతాంగం కేసీఆర్ పథకాల గురించే మాట్లాడుకుంటున్నాయయన్నారు. ఖమ్మం లో 18 న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తో దేశ వ్యాప్తంగా కేసీఆర్ మ్యానియా పెరగడం ఖాయం అని పేర్కొన్నారు. ఖమ్మం సభ కు తరలి వచ్చి కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ , బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, డీసీఎంఎస్ చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్,జిల్లా గ్రంథాలయల చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమళ్ల అన్నపూర్ణ, జడ్పీటీసీ లు,ఎంపీపీ లు,మండలం అధ్యక్షులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సూర్యాపేట

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉద్యోగులందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ చట్టం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ బండి రామకృష్ణారెడ్డి , గౌరవాధ్యక్షుడు ఎడ్ల ముక్కంటి, గౌరవ సలహాదారుడు ఇరుగు నాగయ్య, జేఏసీ ప్రధాన కార్యదర్శి సుంకరి రాకేష్, బూరుగుల శ్రీనివాస్, సాంకేతిక సహాయకుల అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.మల్సూరు, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీహరి, కోశాధికారి పొట్టపెంజర రాంబాబు, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ అకౌంట్స్ అసిస్టెంట్స్ యూనియన్ అధ్యక్షుడు బొబ్బిలి సుధీర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి నీలం ఉమామహేశ్వర్, ఏపీఓ ల సంఘం నుండి శేషనాల నగేష్, ఈసీల సంఘం నుండి సంద మహేష్, చిలక ఉపేందర్, అన్ని కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మూడో వార్డులో చైతన్య నగర్ ఎన్జీవోస్ కాలనీలో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు డ్రయినేజీ పనులకు శుక్రవారం స్థానిక వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి మరో వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్యతో కలిసి పనులు ప్రారంభించి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు నలమాధ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మీరావలి



శ్రీనివాసరాజు సత్యనారాయణరెడ్డి, గంజి శివ, నాగేశ్వరరావు, మల్లికార్జున్, సైదా, అంజి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్నంలోనే దద్దనాల చెరువుకాలనీలో భగత్ సింగ్ యూత్ మెమోరియల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌ను హుజూర్నగర్ మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్నాథరెడ్డి, ఎస్టై వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా యువతకు సక్రమార్గంలో నడవడానికి ఇటువంటి క్రీడలు ఐకమత్యంగా ఉండడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ జకుల శంబయ్య, మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బంజారా అఫీషియల్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్డీవో

నవతెలంగాణ-మిర్యాలగూడ



బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో రూపొందించబడిన 2023 క్యాలెండర్‌ను శుక్రవారం మిర్యాలగూడ ఆర్డీవో బీ.చెన్నయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఉపయోగపడే రీతిలో క్యాలెండర్ ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. క్యాలెండర్‌లో ప్రత్యేకంగా బంజారా పండుగలను ప్రస్తావించారని, అన్ని వర్గాల పండగలను అందరూ గౌరవించుకునేలా క్యాలెండర్‌ను తయారు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ డిప్యూటీ స్టాటికల్ అధికారి లస్కర్ నాయక్, సర్వేయర్ సుజాత, అజ్మీర కిషన్‌నాయక్, బాలాజీ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్, సైదా నాయక్, చేగోండి మురళియాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతంగా గౌరవించుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ



కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లింలు గౌరవించుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో హజ్రత్ సయ్యద్ షావలి సయ్యద్ సాహెబ్ దర్గా షరీఫ్ ఉర్సు గంధం ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ, అభిద్ అలీ మొయినొద్దీన్, జియావుద్దీన్ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ, అభిబ్ హైమద్, మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు పారితోషికం ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ

పనికి తగిన పారితోష్కాలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ఆశా వర్కర్లకు కంటి వెలుగు కార్యక్రమానికి పారితోషికం నిర్ణయించి అమలు చేయాలని సీఐటయూ జిల్లా అధ్యక్షులు



చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిమల్ కొండలరావు, లైన్ వాడ, మాన్యం చెల్క, పానగల్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆశలను ఉపయోగించుకోవడానికి నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. ఆశా కార్యకర్తలకు ఎలాంటి ఫిక్సడు వేతనం లేదు. ఇప్పటికే పారితోషకాలు లేని అనేక రకాల పనులు చేయిస్తున్నారన్నారు. పనికి తగిన పారితోషికాల పేరుతో ఇస్తున్నందున కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్న ఆశా వర్కర్లకు పారితోషికాలు నిర్ణయించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏఎన్ఎంలకు టీఏడీఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రాంతాల్లో వేరువేరుగా ఇచ్చిన వినతి పత్రాల కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు నళిని, సువార్త, పాల్గొన్నారు.

నాంపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 18 నుంచి ఎంతో



ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వాములై విధులు నిర్వహించే ఆశా కార్యకర్తలకు అదనపు పారితోషికం ఇవ్వాలని శుక్రవారం నాంపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్‌కు ఆశా కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మెగావత్ సునీత, కొరె లలిత, ఏ.సునీత, ఏ.కవిత, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుండి



ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో ఆశా వర్కర్లకి అదనంగా పారితోషికం చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని కంటి వెలుగులో ఆశ వర్కర్ల వేతనంపై వివరణ ఇవ్వాలని కోరారు.

తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయానికి ముగ్గులు ప్రతీక

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయానికి ముగ్గులు ప్రతీక అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మూసి రోడ్డు, పన్నాల గూడెంలో ఐద్వా, రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పోటీపడి నిలవాలన్నారు. మహిళలు సమస్యలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా ఎదిరించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా



ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు బహు రోజు ఇందిర, పట్టణ అధ్యక్షురాలు పన్నాల శశికళ, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ సుంకి మనమ్మ, ప్రతినిధులు వీరమ్మ సోమమ్మ విజయ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి

- గ్రామాల వికాసానికి ప్రజాప్రతినిధులు పాటుపడాలి
- వైకుంఠ ధామం ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



నవతెలంగాణ-మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్

గ్రామాల సమగ్రాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. ప్రజాప్రతినిధులు, సర్పంచులు ప్రజలతో కలిసి గ్రామాల వికాసానికి పాటుపడాలని ఆకాంక్షించారు. మండల పరిధిలోని చింతపల్లి గ్రామంలో రూ.12 లక్షల 60వేలు నిధులతో సకల సౌకర్యాలతో నిర్మించిన అధునాతన వైకుంఠ ధామాన్ని భాస్కర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పల్లెల్లో ప్రగతి విప్లవం కోసం సీఎం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధితో పాటు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. రాష్ట్రంలోని పల్లెలు బాగుపడాలనే సంకల్పంతో నాలుగేండ్ల ప్రణాళికకు సరిపడే విధంగా రూ.39,594 కోట్ల నిధులు కేటాయించారని చెప్పారు. వైకుంఠ ధామాల నిర్మాణం కోసం మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం నుంచి నిధులు కేటాయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హన్మంత్‌రెడ్డి, మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, సర్పంచ్ బానావత్ లలిత సక్రునాయక్, జంకుతండా సర్పంచ్ రవీందర్‌నాయక్, ఎంపీటీసీ ధీరావత్ లక్ష్మీ తులసీ రామ్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లపు వెంకట రాములు, బొడ్డు నందకిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో సంఘటిత శక్తిని పెంచడానికి ముగ్గుల పోటీలు

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీసభ్యులు తుమ్మల పద్మ

నవతెలంగాణ-నల్లగొండ



మహిళలు సంఘటిత శక్తిని పెంచడానికి ఘనంగా వాడ వాడలా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యురాలుతుమ్మల పద్మ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) 42 వార్డు ఆర్టీసీ కాలనీ శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి మాట్లాడారు. మహిళలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకోవడం మహిళలపై జరుగుతున్న అగత్యాలకు వ్యతిరేకంగా నిలబడడం కోసం చైతన్యం కల్పించడానికి సీపీఐ(ఎం) కృషి చేస్తుందన్నారు. పండుగ సందర్భంగా మహిళలంతా ఒకచోట కూడి ఆనందంగా రంగవల్లులు వేసి తమ ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి బహుమతులు దాత గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి పద్మ బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా చిన్నపాక మంజుల, భూతం అరుణకుమారి, వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి బీ. క్రాంతి, ద్వితీయ బహుమతి జీ.మమత, తృతీయ బహుమతి శివాని, గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నన్నూరు వెంకటరమణారెడ్డి, సీనియర్ నాయకులు అనంతుల శంకరయ్య, పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఊట్కూరు మధుసూదన్‌రెడ్డి, భూతం అరుణకుమారి, శాఖ సహాయ కార్యదర్శి మాటూరు సునీత, చినపాక మంజుల, మాటూరి నరేందర్, మమత, శివాని, సహస్ర, మహిళలు పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర ఇవ్వాలి

నవతెలంగాణ-చిట్యాల



పత్తి రైతులకు క్వింటాకు రూ.పది వేల మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగిన సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులకు తగిన గిట్టుబాటు ధరలు లేక పోవడం వల్ల రైతులందరూ అప్పుల ఊబిలో కూరుకు పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు విదేశీ దిగుమతులకు అవకాశాలు ఎక్కువగా కల్పించటం వల్లనే మన పత్తికి గిరాకీ తగ్గిందని, మద్దతు ధర లేని కారణంగా రైతుల ఇండ్లలోనే పత్తి నిల్వలు చేస్తున్నారని తెలిపారు. పత్తికి మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. మెట్టు మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు మెట్టు నర్సింహ, మెట్టు పరమేష్, ఊడుగు సత్తయ్య, బాతరాజు మురళి, బాలు, రవి, బలరాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వేదిక పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



చెరువుగట్టులోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 28న ప్రారంభం అవుతున్న క్రమంలో, చాలా తక్కువ సమయం ఉన్నందున కళ్యాణ వేదిక పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను, కళ్యాణ వెదిక స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 2 వరకు చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికబ్రహ్మోత్సవాలు అధికారులు, దేవాలయ సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించాలని చెప్పారు. స్వామివారి కళ్యాణ అనంతరం అధిక సంఖ్యలో భక్తులు తలంబ్రాల బియ్యం పోసేందుకు పోటీ పడుతున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు శాఖా పరమైన చర్యలు చేపట్టాలన్నారు. పనులలో జాప్యం ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జయచంద్రారెడ్డి, డీఎస్పీ నర్సింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఆలయ ఈఓ నవీన్, సర్పంచ్ మల్ల బాలక్రిష్ణ, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, కొండూరు శంకర్, కమ్మంపాటి వెంకన్న, మేడి శంకర్, ఒంపు శివ, జ్ఞానేశ్వర్, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే పోలీస్ నియామకాల చేపట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పాత పద్ధతిలోనే పోలీసు నియామకాలు చేపట్టాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పోలీసు నియామకాల్లో గతంలో ఉన్న నియమాలలోనే ఈసారి కూడా ఆ విధంగానే అవకాశం ఇవ్వాలని కోరారు. గత నియమకాల్లో 5 ఈవెంట్లకుగాను మూడు ఈవెంట్లు అర్హత సాధిస్తే ఫైనల్ ఎగ్జామ్‌కి అర్హత ఇచ్చేవాళ్ళు కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మెన్ ద్వారా రన్నింగ్ 1600 మీటర్లు, లాంగ్ జంప్ 4 మీటర్లు, షాట్ పుట్ 6 మీటర్లు అర్హతలుగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగ నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. గతంలో మాదిరిగానే ఈవెంట్స్‌కి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఈ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం జనరల్ సెక్రెటరీ బెజ్జం సాయి, నాగునాయక్, కౌన్సిలర్లు క్రికెటర్ జానీ, సైదులు, నాగయ్య, ఎండీ. గౌస్, యస్దని, సికిందర్, ఇమ్రాన్, పాతూరి శరత్, కోటేష్‌నాయక్ పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులైన పాడి రైతులకు సంక్రాంతి పండుగ సందర్భంగా సంఘం చైర్మన్ గడ్డం సూర్యప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన బోనస్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాడి రైతులు ఇంకా సహకరించి ఉత్తమ సొసైటీగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, స్థానిక భారత రాష్ట్ర సమితి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



క్రీడల్లో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని ఆరీడఓ చెన్నయ్య కోరారు. గత నెల హైదరాబాదులో జరిగిన నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో మిర్యాలగూడకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరచగా శుక్రవారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉద్యోగాలు పొందవచ్చు అని చెప్పారు. గుణాకర్, లావణ్య, అనన్య, సౌమ్య, మోగిత గోల్డ్ మెడల్ సాధించగా అఖిల్, నిక్షిత, ప్రదీప్, సోఫియాన్, సంజన్ సిల్వర్ మెడల్ సాధించారని, కోహ్లి హసన్ మోహిత కాంస్య పథకాలు సాధించారని కోచ్ రవీందర్‌గౌడ్ తెలిపారు. అభినందించిన వారిలో వన్‌టౌన్ సీఐ రాఘవేంద్రరావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మొక్కలను సంరక్షించుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పట్టణంలోని ప్రజలు ఇంటి పరిసరాలలోని మొక్కలకు నీటిని పోసి సంరక్షించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణచారి అన్నారు. హరిత శుక్రవారంలో భాగంగా పట్టణంలోని 19 వార్డులో సంజయ్ గాంధీనగర్ ప్రజలతో కలిసి మొక్కలు నాటి నీటిని పట్టారు. అనంతరం వార్డులో పర్యటించి కమిషనర్ కమ్యూనిటీ హాల్‌కు కాంపౌండ్ వాల్, ఫ్యాన్లు ఇతర కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సంజయ్ గాంధీ నగర్ ప్రాంతంలో గ్రంధాలయ స్థలంలో ట్రీ పార్క్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డ్ కౌన్సిలర్ గూగుల్ రాములమ్మ, కోఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, ఈఈ రాములు, డీఈలు అశోక్, వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ రవీందర్, ఎస్సై శ్రీనివాస్, హరితహారం, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద యూత్ అవార్డ్ దక్కడం సంతోషం

నవతెలంగాణ-మిర్యాలగూడ



జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో నిర్వహించిన స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా వివిధ యువజన సమస్యలపై పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్‌కు స్వామి వివేకానంద యూత్ అవార్డును కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత లింగంగౌడ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత జాతీ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటారని, ఆయన ప్రసంగాలు ప్రతీ ఒక్కరినీ తట్టి లేపేవిధంగా ఉంటాయని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయేటందుకు యువత నడుంబిగించాలి. ఈ కార్యక్రమంలో తెలుగు భాష చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాబ్, చంద్రమౌళి, సాదావారి సాయి, నక్క శ్రీనివాస్‌యాదవ్, సుమతి తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆవంతిపురం మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనాలు చెల్లించాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల నిరాహార దీక్షలు శుక్రవారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథను ఏజెన్సీలకు అప్పజెప్పడం ద్వారా ఏజెన్సీ అందులో పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలల వేతనాలు చెల్లించకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించకుండా కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల యాజమాన్యం ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి అంబటి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తలకొప్పుల సైదులు, కాంగ్రెస్ నాయకులు ఎస్‌డీ మిషన్ భగీరద కార్మికులు, వెంకన్న, రాజు నగేష్, కిషన్, బాలు నాయక్, నాగరాజు, కోటేష్ పాల్గొన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్సై బొడిగ రామకృష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన ఐతరాజు కవిత (35)కు 14 ఏండ్ల క్రితం అయితే రాజు రామకృష్ణతో వివాహం జరిగింది. ముగ్గురు కుమారులున్నారు. రామకృష్ణ చికెన్ సెంటర్ షాప్ నడుపుకుంటూ జీవిస్తున్నారు. గత సంవత్సరం నుండి రామకృష్ణ కుటుంబ ఆర్థిక సమస్యల గురించి మృతురాలు తనకు తానుగా ఆలోచించుకుంటూ మానసికంగా కుమిలిపోయింది. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో తనలో తాను ఆలోచిస్తూ మానసికంగా కృంగిపోయి జీవితం పై విరక్తి చెంది ఇంట్లో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఐతరాజు కవిత వేలాడుతుండగా మృతురాలి భర్త రామకృష్ణ ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి షటరు ఎంత కొట్టినగాని తీయకపోవడం వలన షటర్ను బలవంతంగా తీసుకొని లోపలికి వెళ్లి చూసేసరికి బెడ్ రూమ్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని వేలాడుతుండగా మృతురాలి భర్త చూసి కేకలు వేయగా ఇరుగుపొరుగువారు వచ్చి అందరూ కలిసి కిందికి దింపగా అప్పటికే ఆమె మరణించింది. మృతురాలు తండ్రి రెడ్డి రాజుల చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.



సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణము 28 వ వార్డు సీతారాంపురం, శాంతినగర్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం ముగ్గుల పోటీ, వివిధ రకాల ఆటల పోటీలు 28వ వార్డు కౌన్సిలర్ సాదేఖ బేగం ఖాదర్‌బాయ్ ఆధ్వర్యములో నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ నాగలక్ష్మి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను మహిళలు కాపాడాలని కోరారు. మహిళలలో పోటీ తత్వం అలవర్చేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ గోవిందారెడ్డి, వార్డు అధ్యక్షుడు గంగుల బిక్షం, శంకర్, కీసర శ్రీనివాస్, జహీర్, ఫయస్, మహేష్, గంధం కృష్ణా, వెంకట నర్సి, మదన్ మోహన్ రెడ్డి, నగేష్,శేఖర్, మునుగుట్ల గిరి, కసాని వెంకన్న, రాంబాబు, నాగార్జున, సతీష్, ప్రసాద్, రతన్, సరిత, ప్రసన్న, పవన్, అశోక్, రవి, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

యాదవుల అభివృద్ధికి కృషి చేస్తా

- అఖిలభారత యాదవ సంఘం కాలమానిని ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

యాదవుల అభివృద్ధికి కృషి చేస్తామని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, గొర్రెలు మేకల పెంపకందారుల రాష్ట్ర చైర్మెన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ యాదవ సంఘ భవనంలో అఖిలభారత యాదవ సంఘం కాలమానిని యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సర్నాల వెంకన్నయాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలంతోపాటు మనిషి మారాలని, ఈ సంవత్సరంలో నూతన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలమార్పుకు మనిషిలోను కాకుండా నిత్యం సమస్యల పరిష్కారం కోసం కలిసిమెలిసి ఉండాలని, యదువంశం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలన్నారు. ఈ సంఘ భవన నిర్మాణం కోసం మావంతు సహకారం అందించి యాదవ జాతి అభివృద్ధికై పాటుపడతామని మిర్యాలగూడ యాదవ సంఘం సభ్యులంతా భవన నిర్మాణ విషయాన్ని దగ్గరుండి పరిశీలిస్తూ, త్వరితగతిన పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాలెండర్ నిర్వాహకులు జంగా లక్ష్మణ్ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ బట్టు రమాదేవి యాదవ్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఉద్యోగ సంఘ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య, దారం నాగరాజు, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్



యాదవ్, గుడిపాటి వెంకటేశ్వర్లు , గుడిపాటి నగేష్, సీనియర్ నాయకులు డి బి ఆర్ యాదవ్, గవిని రాజా రమేష్ యాదవ్, పోచబోయిన సైదయ్య, రామ్ అంజయ్య, బుర్రి వెంకయ్య, జాల పాపయ్య, జవాజి సత్యనారాయణ, వూరి బండి శ్రీనివాస్, గాలం వెంకన్న, పగిడి జీడయ్య, కంచుగట్ల లింగయ్య, జెట్టి లింగయ్య, జడ రాములు, చిమట శ్రీనివాస్, బచ్చనబోయిన మహేష్ యాదవ్, భోగరాజు యాదవ్, చెవుల రామయ్య, దొండ రామరాజు, కేశ శంకర్, పెద్దబోయిన శ్రీనివాస్, జక్కుల ఎల్లయ్య, కదారి వెంకట్, బొడ్డు నందకిషోర్, చిమట శ్రీనివాస్ వీరస్వామి, చిమట ఎర్రయ్య, చేగొండి మురళి, గుండెబోయిన చందు, చిర్ర మల్లయ్య, దారం నాగరాజు, కుర్ర బిక్షం ,గంగుల బిక్షం, చిన్నాల అంజి తదితరులు పాల్గొన్నారు.

ఊరెళ్తే జాగ్రత్త

నవతెలంగాణ-మాదుగులపల్లి

సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండల ప్రజలు ఊరు వెళ్తే జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ కైగూరి నరేష్ పేర్కొన్నారు. మండల పరిధిలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండల ప్రజలు ఊరు వెళ్తే జాగ్రత్తగా ఉండాలని వీలైనంత మేరకు ఇంట్లో విలువైన వస్తువులు నగదు బంగారు ఆభరణాలు పెట్టుకోవద్దని వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రత ఉన్నచోట దాచుకోవడం ఉత్తమమని తెలిపారు. భద్రతకు సంబంధించి తదితర విషయాలను ఆయన తెలిపారు. మీ ఇంట్లో, మీ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మీ గ్రామాలలో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు కనిపిస్తే డయల్ 100 కి కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

అవార్డుల ప్రదానోత్సవంలో మూసా అలీఖాన్

- మూసా అలీఖాన్‌కు ఘనంగా సత్కారం

నవతెలంగాణ-మిర్యాలగూడ



హైదరాబాద్‌లో ఒకే రోజు జరిగిన రెండు వేర్వేరు అవార్డుల ప్రధానోత్సవ వేడుకలకు శుక్రవారం ఆత్మీయ అతిథిగా మూసా అలీఖాన్ హాజరయ్యారు. సంక్రాంతి ఉత్సవాలు, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆర్‌కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన పురస్కారాల వేడుకతో పాటు సూపర్ స్టార్ ఆర్ట్ క్రియేషన్స్, కళాసాధన ఫౌండేషన్ పురస్కారాల మహోత్సవాలకు ఆత్మీయ అతిథిగా మిర్యాలగూడకు చెందిన సినీ నటుడు, నిర్మాత, సామాజిక సేవకుడు మూసా అలీఖాన్ హాజరయ్యారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సిటీ కల్చరల్ కేంద్రంలో జరిగిన కళా సేవా రత్న పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా అసెంబ్లీ ఏసీపీ రాందాస్ తేజతో పాటు ఆత్మీయ అతిథిగా మూసా అలీఖాన్ పాల్గొన్నారు. వివిధ రంగాలలో సేవలందించిన వారికి రాందాస్ తేజతో పాటు మూసా అలీఖాన్ చేతుల మీదుగా కళా సేవా రత్న అవార్డ్స్ అందించారు. ఏసీపీ రాందాస్ తేజ, మూసా అలీఖాన్‌లు కలిసి చేసిన జాతీయ గీతాలాపన అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. తనను ఆత్మీయ అతిథిగా ఆహ్వానించి గౌరవించి సత్కరించిన సూపర్ స్టార్ ఆర్ట్ క్రియేషన్స్, కళాసాధన ఫౌండేషన్ నిర్వాహకులు కృష్ణతో పాటు ఆర్‌కే.కళా సాంస్కృతిక ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ రంజిత్‌కుమార్‌లకు మూసా అలీఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ధార భద్రయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-గరిడేపల్లి

ధార భద్రయ్య మృతి బాధాకరమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకుబ్ అన్నారు. మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు దార భద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృత దేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాకుబ్ మాట్లాడుతూ భద్రయ్య వ్యవసాయ కూలీ కుటుంబంలో పుట్టినప్పటికీ తన నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఎర్రజెండా వదలకుండా చివరిదాకా ఎర్రజెండా నీడలో పనిచేశాడని తెలిపారు. నివాళులర్పించిన వారిలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ అర్జున్, పార్టీ మండల నాయకులు దోసపాటి భిక్షం, బోయిల్ల అర్జున్, ప్రసాద్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు చెట్లే ఆధారం

నవ తెలంగాణ-సూర్యాపేట

మానవాళి మనుగడ, పర్యావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని వార్డు కౌన్సిలర్ అనంతుల యాదగిరి గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక 29వ వార్డులో మంత్రి జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన వాటరింగ్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వచ్చే వేసవికాలం దృష్ట్యా తమ విధిగా చెట్లకు నీరు పోసి సంరక్షించాలని కోరారు.నేటి మొక్క రేపటి చెట్టుగా మారి ఆక్సిజన్ నీడను ఇస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మానవాళి మనుగడకు ఒక చెట్టుని పెంచి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, వార్డ్ ఇన్‌చార్జి వసుంధర, వార్డు జవాన్ వేణు, ఆర్పీలు, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో పార్లమెంటును జయప్రదం చేయండి

•సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్

నవతెలంగాణ-సూర్యాపేట



మోదీ తెచ్చిన లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న కార్మిక, కర్షక ఐక్య వేదికఆధ్వర్యంలో చలో పార్లమెంటు కు లక్షలాదిమంది కార్మికులు తరలి రావాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేశ్ పిలుపు నిచ్చారు.శుక్రవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వము హిందుత్వ వాదం తో కార్మికుల మధ్య కులం, మతం చిచ్చు లేపి కార్మికుల మధ్య చీలికలు తెచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పని చేస్తున్నారని ఆయన విమర్శించారు.ఏప్రిల్ 5న పార్లమంటు ముట్టడితో మోదీ ప్రభుత్వము మునిగి పోతుందన్నారు.దేశం లో కోట్లాది మంది స్కీమ్ వర్కర్లు సమాజ సంక్షేమం కోసం పని చేస్తున్నారని వారికీ కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటూ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని వారికి కనీస వేతనాలు 21వేలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ,అధ్యక్షులు రాంబాబు కె వెంకటనారాయణ, ఏకలక్ష్మి, శీలం శీను ,ఎలక సోమన్న గౌడ్ ,రాధాకృష్ణ, కృష్ణ రణపంగ , ముత్యాలు, బొజ్జ సైదయ్య, యాతాకులు ఎంకన్న ,సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సంగీత రారాజు త్యాగరాజు

•విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

లాగుడు పీకుడు రాగాలతో శాస్త్రీయ సంగీతం అంటే ఆమడ దూరం పరిగెత్తే జనాలకి, అందులో ఉండే మాధుర్యం, మత్తూ చూపించీ, సంగీతం అంటే మరింత ఆసక్తిని కలిగించిన గొప్పతనం త్యాగరాజ దే అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.గురువారం రాత్రి స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్లో సుధా బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన త్యాగరాజ ద్విదశాబ్ది ఆరాదోనోత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రస్తుతమున్న కచేరీ పద్ధతికి ప్రాణం పోసిన వాళ్ళల్లో ఆద్యుడు అన్నారు.సరళమైన భాషలో వినసొంపైన శాస్త్రీయ సంగీతాన్ని త్యాగరాజు అజరామరం చేసాడన్నారు. కర్ణాటక సంగీతానికీ, త్యాగరాజుకీ విడదీయరాని బంధం ఉందన్నారు. సుధా బ్యాంక్ అధ్వర్యంలో త్యాగరాజ ఆరాధోత్సవాలు నిర్వహించడం శుభ పరిణామన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్వాంసులను మంత్రి సన్మానించారు. సంగీత విద్వాంసులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు చైర్మెన్ మీలా మహాదేవ్,యండి పెద్దిరెడ్డి గణేష్,పెద్దిరెడ్డి రాజా ,గండూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతికీ, సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు
మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి



తెలుగు సంస్కృతికి, సాంప్రదాయాలకు ముగ్గుల పోటీలు ప్రతీకలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక విద్యానగర్ లో 46 వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు అంగోతు బావ్ సింగ్ , సంధ్య ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలకు హాజరై విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ గోపాగని వెంకట్ నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆర్థికాభివృద్ధికే దళిత బంధు పథకం

•ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



రాష్ట్ర ప్రభుత్వం దళితుల ఆర్థికాభివృద్ధికై దళితబంధు పథకం ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపారని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో దళితబంధు లబ్దిదారుల గేదెలు, గొర్రెలు సంరక్షణ, పోషణ కోసం మెడిసిన్ కిట్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. సబ్బండ వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దళితబంధు పథకంలో లబ్ది పొందిన లబ్దిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. అందులో భాగంగానే లబ్దిదారులు గేదెలు, గొర్రెల సంరక్షణ, పోషణ కోసం జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ వారు అందిస్తున్న మెడికల్ కిట్లను ఉపయోగించుకుని గేదెలు, గొర్రెలను సంరక్షించుకుని అభివృద్ధి చెందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు, సర్పంచ్ అలివేలు మంగమ్మ, డాక్టర్ నాగేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి ఫాతిమా, దళితబంధు లబ్దిదారులు అంబేద్కర్, బిక్షం, పుల్లారావు, సిద్దయ్య, జానయ్య, శ్రీను, మేరమ్మ, ఏసమ్మ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పారుపల్లి పిచ్చయ్య ఆశయ సాధనకు కృషి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్




పారుపల్లి పిచ్చయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీనివాసాపురం గ్రామ పంచాయతీ పరిధిలో పారుపల్లి పిచ్చయ్య 20వ వర్థంతి సభను ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. పారుపల్లి పిచ్చయ్య శ్రీనివాసాపురం, లింగగిరి, తదితర గ్రామాలల్లో జరిగిన రైతు కూలీల పోరాటాలకు నాయకత్వం వహించే సీపీఎం పార్టీ విస్తర్ణకు కృషిచేశారని అన్నారు. ఈ ప్రాంతంలో పలువురిని సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, సొసైటీ అధ్యక్షులుగా ఆయన గెలిపించుకోవటంలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. పిచ్చయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పులిచింతల వెంకటరెడ్డి, సంగెల వెంకటచంద్ర, యోహాన్, రేపాకుల మురళి, శాఖ కార్యదర్శి మదూరి నర్సింహాచారి, లక్ష్మీనరసమ్మ, తంగెళ్ల గోపరాజు., శాఖమూడి శేషగిరిరావు, గోపాల్‌రావు పాల్గొన్నారు.

ఆశాలకు అదనపు వేతనం ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు

నవతెలంగాణ-హాలియా



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆశాలతో ఉచిత సేవ కాకుండా అదనపు వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియాలో పిహెచ్సి అధికారికి డాక్టర్ బిర్లా బోస్‌కు కంటి వెలుగులో ఆశలకి అదనపు వేతనం ఇవ్వాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలకు రాష్ట్రంలో ఫిక్స్ వేతనం లేదు పనిని బట్టి పారితోషికాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నది పారితోషకాల లిస్టులో కంటి వెలుగు కార్యక్రమం లేనందున కంటి వెలుగు కార్యక్రమానికి అదనవేతనం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఒకటి రెండు రోజులు కాదు సుమారు 100 రోజులపాటు ఉచితంగా సేవ చేయించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు కంటి వెలుగుకి అదనపు వేతనం నిర్ణయించి తక్షణమే అమలకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ అంజమ్మ పార్వతి ధనమ్మ నాగలక్ష్మి తదితరులు ఉన్నారు


ఉపాధి హామీలో అవకతవకలు

•11 లక్షల 65 వేల రికవరీకి

•122మంది మెట్ల తొలగింపు

•టీఏలకు కార్యదర్శులకు 20వేల పెనాల్టీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని 29 గ్రామాల్లో నవంబర్ 2019 నుండి మార్చి 2022 వరకు నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో గుర్తించిన 2051 పనులకు గాను 18 కోట్ల 80 లక్షల 64 వేల 452 రూపాయల నిధులు మంజూరు కాగా 11లక్షల 65 వేల అవినీతి జరిగిందని ఈ సొమ్మును రికవరీ చెయ్యాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించినట్లు డీఆర్డీఏ ఏపీడి పెంటయ్య శుక్రవారం తెలిపారు. ఈనెల 2 నుండి 11 వరకు గ్రామాల్లో సామాజిక తనిఖీ బృదం తనిఖీలు నిర్వహించి గురువారం రాత్రి 2 గంటల వరకు ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ అధ్యక్షత నిర్వహించిన 13వ విడత మండల సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 కోట్ల 34 లక్షల 64 వేల 676 రూపాయలు కూలీల వేతనాల చెల్లింపు, 3 కోట్ల 62 లక్షల 92 వేల 865 రూపాయలు మెటీరియల్ చెల్లింపులు జరిగాయని అన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ రికార్డుల పర్యవేక్షణ, జాబ్ కార్డుల నవీకరణ, సెగ్రిగేషన్ షేడ్స్ ల్లో ఫోటో మ్యాపింగ్ సరిగా లేకపోవడంతో ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు 20 వేల పెనాల్టీ విధించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు రానివారికి మస్టర్లు వేయడం లాంటి కారణాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో 122 మంది మెట్లను తొలగించినట్లు వెల్లడించారు. రంగయ్య గూడెం గ్రామంలో 15 మంది మెట్లకు గాను అందరిని తొలగించి నూతన మెట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, పిఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, అమ్ముడ్సమెన్ లచ్చిరాంనాయక్, విజిలెన్స్ అధికారి ఆశారాణి, హెచ్అర్పీలు రమేష్, గంగరాజు, ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాసు, ఎంపీవో నరేష్, ఏపీవో రవి, ఈసీ ఏకస్వామి, పంచాయితీ కార్యదర్శులు, టీయేలు, పిల్డ్అసిస్టెంట్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

ఎంపీ లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



బీఆర్ఎస్ పార్టీ తొలిసారిగా ఈనెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పార్టీ కార్యకర్తగా ప్రతి ఒక్కరు ఖమ్మం బహిరంగ సభ విజయోపేతం చేసే విధంగా కృషి చేయాలన్నారు. బహిరంగ సభ విజయవంతం చేయడంలో ప్రతి ఒక్క కార్యకర్తను భాగస్వామి చేయాలన్నారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే విధంగా భారత రాష్ట్ర సమితి పనిచేస్తుందని తెలిపారు. దేశంలో బీజేపీ నిరంకుశ పాలనను ఎదుర్కోవడం ఒక బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌తో సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పట్టణ కౌన్సిలర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, రైతు సమన్వయ సమితి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఈనెల 18 న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ జాతీయ సభకు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలనీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుండ గాని సోమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య జెడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవులు మాట్లాడారు. బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత జరిగే మొదటి సభ కావడంతో, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు పాల్గొననున్నారు కావున, జాజిరెడ్డిగూడెం మండలం నుండి అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్,మండల నాయకులు బొడ్డు రామలింగయ్య, పంది యుగంధర్ మరియు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,రైతు సంఘాల నాయకులు,అనుబంధ సంఘాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : దేశం తెలంగాణ వైపు చూస్తోందని,దేశంలోని రైతులు కేసీఆర్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆపార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ సభ జాతీయ రాజకీయాలను మలుపు తిప్పే సభ అని,దేశం బాగుపడాలంటే బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గ్రంధాలయచైర్మెన్ గోపగాని రమేష్ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మెన్ ముత్యాల వెంకన్న, మండల కోశాధికారి గుండగాని దుర్గయ్య ,స్థానిక ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ ,పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ గౌడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మట్టి టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-కోదాడరూరల్



యథేచ్ఛగా అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను పట్టణ పరిధిలోని రామిరెడ్డిపాలెం గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. అనంతగిరి మండలం వెంకట్రామపురంలోని ప్రభుత్వ భూముల్లో మట్టిదందాని దళారులు రాత్రి సమయంలో యదాచ్ఛగా దందా చేస్తున్నారని, మైనింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా రాత్రి సమయంలో భారీ వాహనాలతో మట్టి తరలించడం వల్ల గ్రామంలో ఉన్న రోడ్డు ధ్వంసం అవుతుందని ఆందోళన చేశారు. పండుగ సెలవులు కావడంతో పిల్లలు రోడ్లపై ఆడుకుంటున్నారు. అయినా అతివేగంతో వాహనాలు నడుపుతున్నాదరని ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు టిప్పర్లను అక్కడి నుంచి పంపియడంతో పోలీసులతో గ్రామస్థులు వాగ్వాదానికి దిగారు. అక్రమ మైనింగ్ అడ్డుకోవాల్సిన పోలీసులు దళారుల చెంతన చేరి ఆందోళన చేస్తున్న గ్రామస్తులనే చెదరగొట్టారు. ఇప్పటికైనా అధికారులు మైనింగ్ దందా చేస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ ముందు

నవతెలంగాణ-కోదాడరూరల్



నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ పత్రిక ముందుంటుదని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు, వెలది పద్మావతి, దాసరి శ్రీనివాసరావు, నవీన్, రిపోర్టర్ దామోదర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వాల్తేరు వీరయ్య సినిమా సక్సెస్ సంబరాలు

నవతెలంగాణ-సూర్యాపేట

వాల్తేరు వీరయ్య సినిమా సక్సెస్ సంబురాలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఈశ్వర్ మూవీ మాక్స్ లో చిరంజీవి అభిమాన సంఘం జిల్లా నాయకులు శనగాని రాంబాబు గౌడ్ కేక్ కట్ చేసి మాట్లాడారు. వాల్తేరు వీరయ్య సినిమా వంద రోజులు ఆడాలని, ప్రతి ఒక్కరూ సినిమాను థియేటర్‌లో మాత్రమే చూడాలని అన్నారు. చిరంజీవి అభిమాన సంఘం నాయకులంతా మరింత సక్సెస్‌ను చేకూరాలని కోరుకున్నారు. ముఖ్యఅతిథిగా వచ్చిన అప్పం శ్రీను ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాజిద్ ఖాన్, మసూద్, అఖిల్, సందీప్, శంకర్, బిక్షపతి, సమ్మి తదితరులు పాల్గొన్నారు.

కాంతారెడ్డి మృతి బాధకరం

•ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మునగాల



సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు ఉప్పుల కాంతారెడ్డి మృతి బాధకరమని నల్లగొండ ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మునగాలలో కాంతారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంతారెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని తెలిపారు. ఏడు దశాబ్దాల పాటు ప్రజా సమస్యల పరిష్కా రం కోసం కృషి చేశారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సేవలందించారని చెప్పారు. మునగాల పరగణాతో పాటు కోదాడ, హుజూర్ నగర్ నియోజ వర్గాల్లో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కడదాకా శ్రమించారని తెలిపారు. పేదలు వ్యవసాయ కార్మికులు, రైతాంగానికి సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. ఎత్తిపోతల పథకాల్లో వున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రతిసారి తన దృష్టికి తెచ్చేవారని చెప్పారు. మునగాల ఎత్తి పోతల పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. లిఫ్టు పరధిలోని కాల్వ చివరి భూములకు నీరందించేందుకు చేసిన కృషి మరువలేనిదన్నారు. కాంతారెడ్డి మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల పరిషత్ వైస్ చైర్మెన్ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, నాగార్జున మోడరన్ రైస్ మిల్ మేనేజింగ్ పాట్నర్ కాంపెల్లి నర్సిరెడ్డి, కాంతారెడ్డి కమారుడు డాక్టర్ వుప్పుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, సీనియ ర్ నాయకులు వుప్పల జానికిరెడ్డి, సామేలు, కాసర్ల కోటేశ్వరరావు, భీంపంగు శంకర్, కాసర్ల వెంకట్ వార్డు మెంబర్లు దేవరం శ్రీనివాసరెడ్డి, తంగెళ్ళ చిన్న పాల్గొన్నారు.

పెద్దగుట్ట పేలుళ్ల, క్రషర్ తొలగింపుపై ఘర్షణ

•అఖిల పక్షాల మీడియా సమావేశంపై దాడులు

•ఇరువర్గాల తోపులాట

నవతెలంగాణ -ఆత్మకూరు ఎస్



ఆత్మకూరు మండల కేంద్రంలో పెద్ద గుట్ట పై పేలుళ్ళు, క్రషర్‌ను తొలగించాలంటూ అఖిల పక్షాలు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించగా క్రషర్ యజమాని కొణతం సత్యనారాయణ రెడ్డి అనుచరులతో అఖిల పక్షాల నాయకులపై దాడికి పాల్పడ్డాడు. ఇరువర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది." రెండేళ్లుగా పెద్దగుట్ట పై అనుమతులు లేకుండా భారీ పేలుళ్ళు నిర్వహించడంతో అఖిలపక్ష ఆధ్వర్యంలో ఇండ్లు, పంట పొలాలు పాడవుతున్నాయని జిల్లాస్థాయి అధికారులతో పాటు కోర్టును ఆశ్రయించారు. కొద్దిరోజులు స్టే ఇచ్చిన కోర్టు ఇటీవల స్టేను ఎత్తివేసింది. దీంతో ఆగిపోయిన క్రషర్ తిరిగి ప్రారంభించారు. పెద్దగుట్టపై మళ్లీ పేలుళ్ల ప్రారంభించడంతో అఖిలపక్షాల నాయకులు తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. శుక్రవారం స్థానిక బస్టాప్ లో అఖిల పక్షాల ఆధ్వర్యంలో పెద్దగుట్ట పేలుళ్ల గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై అఖిలపక్షం మీడియా సమావేశం నిర్వహించారు. బీజేపీ,కాంగ్రెస్, సీపీఐ ఎంఎల్ న్యూడేమోక్రసి, నాయకులు సమావేశంలో మాట్లాడుతుండగా క్రషర్ యజమాని కొనతం సత్యనారాయణ రెడ్డి తన అనుచరులతో వచ్చి అఖిల పక్షాల నేతలపై దాడికి పాల్పడ్డాడు. ఇరువర్గాల మధ్య తోపులాట ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులు ఇరు వర్గాలను సర్ది చెప్పి పంపించారు.

అధికారాన్ని అడ్డం పెట్టుకొని దాడులు చేస్తే సహించేది లేదు

అధికార పార్టీని అడ్డం పెట్టుకొని అఖిల పక్షాలపై దాడులకు పాల్పడితే సహించేది లేదని అఖిలపక్షాల నేతలు హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి క్రషర్ ఏర్పాటు చేయడమే కాకుండా ఇష్టా రాజ్యాంగా పెద్ద గుట్ట పై పేలుళ్ళు నిర్వహిస్తే ఊరుకోమని అఖిల పక్షాల నేతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తంగేళ్ల వీరారెడ్డి, చిలుముల గోపాల్ రెడ్డి, బీజేపీ మండలపార్టీ అధ్యక్షులు పందిరి రాం రెడ్డి, మాధవ రెడ్డి, న్యూడేమోక్రసి నాయకులు దేగల వెంకట కృష్ణ, పోరిండ్ల దశరథ,రైతులు పందిరి శ్రీనివాస్ రెడ్డి,కృష్ణా రెడ్డి విసవరం రాం రెడ్డి, వెంకటనర్సింహా రెడ్డి,గిలకత్తులఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



శర్బనాపురం గ్రామసభ

నవతెలంగాణ- ఆలేరు రూరల్



ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి అనిత విద్యాసాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై చర్చించారు. అదేవిధంగా ఈనెల 21 తేదీ నుండి 23 తేదీ వరకు కంటి వెలుగు ప్రోగ్రాం ఊర్లోనే జరుగుతుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కనకరాజు వార్డు సభ్యులు బోడ విజయ్. సుధ గాని సువర్ణ.. ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత.. గ్రామస్తులు యాదగిరి మీనమ్మ ..బుచ్చమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నవతెలంగాణ -వలిగొండ రూరల్



మండలంలోని రెడ్లరేపాక కు చెందిన కోలాట బృంద మహిళలకు స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి 25 వేల రూపాయలను ఆర్థిక సాయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో రేపాక సందీప్ రెడ్డి,కందుల మహేష్,సుక్క యాదయ్య,చెవ్వ బిక్షపతి,సుక్క స్వామి,కోలాటం మహిళలు యాదమ్మ,అలివేలు, కమలమ్మ,పార్వతమ్మ, మమత, సంతోష,హేమలత తదితరులు పాల్గొన్నారు.



కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -భువనగిరిరూరల్

తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్‌ను కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడు తూ నిరంతరం కల్లుగీత కార్మికుల సమస్యలపై పని చేస్తున్న సంఘం కేజీ కేఎస్ అని, భవిష్యత్తులో కూడా కార్మికుల సమస్యలపై పని చేయాలని కోరారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల కొరకు,వారి హక్కుల సాధన కోసం పని చేస్తుందన్నారు. బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో ప్రమాదవశాత్తు వృత్తి చేస్తూ తాటి చెట్టు పై నుండి మరణించిన గాయపడిన గీత కార్మిక కుటుంబాలకు సుమారు 35 మందికి టాడి కార్పొరేషన్ ద్వారా డబ్బులు మంజూరు చేయడంలో సంఘం ముందుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహాసభల గౌరవాధ్యక్షుడు ఈరసరపు యాదగిరి, అధ్యక్షుడు ఎరుకల సుధా హేమెందర్, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు, జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య , రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య , దూపటి వెంకటేష్, నేమిలే మహేందర్, గాజుల ఆంజనేయులు, రాజ పేట ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య .ఎరుకల బిక్షపతి. గుండ్ల పల్లి వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి పులి బిక్షం.కోల వెంకటేష్, మిట్ట శంకరయ్య,పాండవుల లక్ష్మణ్, బత్తిని సత్యనారాయణ, పాండవుల మైసయ్య కొండ అశోక్,ఎం.శ్రీరామమూర్తి , చెరుకు బాలరాజు.శిగా అంజయ్యా,, మారగోని అశోక్ ,బొడిగే బిక్ష పతి ,కోల కృష్ణ,మచ్చ నర్సింహ,పల్సం స్వామి. కిసరి బాలరాజు . కూనురు మల్లేశం పాల్గొన్నారు.

కంటి వెలుగు పరీక్షల కోసం స్థల పరిశీలన

నవ తెలంగాణ -అర్వపల్లి

ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం అధికారులు పరిశీలించి గ్రామపంచాయ కార్యాలయం అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్ గ్రామ సర్పంచ్ ఉషారాణి నాగరాజ ఎంపీఓ సందీప్ సైదమ్మ పంచాయతీ కార్యదర్శి నెహ్రూ పాల్గొన్నారు

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

- **ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి**

నవతెలంగాణ-చౌటుప్పల్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన స్కూల్‌లో ఐద్వా పట్టణకమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ముఖ్య అతిథులుగా పాల్గొన్న కౌన్సిలర్లు తాడూరి శిరీషపరమేశ్, దండ హిమబిందుఅరుణ్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళల్లో ఉన్న సృజనాత్మకత వెలికితీయడానికి పోటీలు ఎంతో దోహదపడ్తాయన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రథమ బహుమతి పోలోజు శ్రీలత, ద్వితీయ బహుమతి ప్రవళిక, తృతీయ బహుమతి గుంటోజు లావణ్య, మ్యూజికల్ ఛైర్‌లో ప్రథమ బహుమతి పోలోజు శ్రీలత, ద్వితీయ బహుమతి ధనలక్ష్మీ, తృతీయ బహుమతి భవానీతోపాటు మరికొంతమంది గెలుపొందారు. విజేతలకు వారు బహుమతులు ప్రదానంచేశారు. అనంతరం అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ మహిళలు స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75



సంవత్సరాలు గడుస్తున్నా మహిళలు ఇంకా వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో నేటికీ వివక్షతకు గురవుతున్న మహిళలు సమాన హక్కులతోపాటు జీవించే హక్కు కోసం పోరాడాలని నిత్యం ఐద్వా కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కమిటీ నాయకులు బత్తుల జయమ్మ, దొడ్ల ఆండాలు, మహిళలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆటల పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మండలంలోని పంతంగి, నేలపట్ల, జై కేసారం గ్రామాల్లో డీవైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. నేలపట్ల గ్రామంలో ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ గ్రామంలోని యువతకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసహానికి దోహదపడతాయని తెలిపారు. జై కేసారం గ్రామంలో చౌటుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ పాటల పోటీలలో ప్రారంభించారు. పంతంగి గ్రామంలో ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తడక మోహన్, బుట్టి కృష్ణ, గుర్రం ప్రమోద్, వేణు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని చౌటుప్పల్ ఎస్సై దైదా అనిల్ అన్నారు. మండలంలోని జైకేసారం గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు.దొడ్డి కార్తిక్ స్మారకార్థం 33వ వార్షికోత్సవ క్రీడల పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు గ్రామీణ ప్రాంత యువత నైపుణ్యాలను వెలిక్కితీయడానికి ఉపయోగ పడతాయని తెలిపారు. డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలను మానుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంజి జహంగీర్,మాజీ వార్డు సభ్యులు మాడగొని మారయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా





ఉపాధ్యక్షులు పల్లె శివ,నాయకులు పల్లె అనిల్ కుమార్,విజయ్ కుమార్,బొడిగే సైదులు,మధు,రాజేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగుల ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

విద్యుత్ ఉద్యోగులు ఆకస్మిక ప్రమాదాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ బోర్డు తగు చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టీయూసీ తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఉపాధ్యక్షుడు జనగామ ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా విద్యుత్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 327 మహిళ ఉద్యోగాల ఆధ్వర్యంలో ఆయనున్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కింది స్థాయి విద్యుత్ ఉద్యోగులకు కష్టానికి తగ్గ ఫలితం దకాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ బోర్డ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ విభాగాల చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో శుక్రవారం జమ మసీద్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లు మాజీ ఎంపీటీసీ ఎండి.జైనోద్దీన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎండి జైనద్దీన్, ఎండి ఖలీల్, ఆలేర్ మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షులు ఎండి బాబా, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

నెల రోజుల పాటు సొంత పనుల మీద విదేశీ యాత్రను పూర్తి చేసుకొని శుక్రవారం జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం నాగేశ్వరా చారి, జిల్లా కోశాధికారి సురేష్, అధికారులు, జిల్లా తెలంగాణ గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా తెలంగాణ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జగన్, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు అడిషనల్ కలెక్టరుకు పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు.

సంక్షేమ హాస్టల్స్‌కు నిధులు కేటాయించాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ,బీసీ సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులు తీవ్రమైన చలితో ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి నిధులు కేటాయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఎన్నడూ లేని చలి తీవ్రతతో అనారోగ్యాలు బలహీనతతో సంక్షేమ హాస్టల్ గురుకుల కస్తూరిబా హాస్టల్స్‌లో చదువుకునే విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్ సంఖ్యను పెంచి, సొంత బిల్డింగులు కట్టించాలని, విద్యార్థులకు ఇస్తున్నటువంటి మెస్ చార్జీలను 1500 నుండి 3 వేలకు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ వనగంటి వెంకటేష్, బాలాజీ నాయక్, విష్ణుమూర్తిగౌడ్, రమాదేవి, మౌనిక, ఉష్మశ్రీ పాల్గొన్నారు.



గుర్రపు డెక్క ఆకు తొలగింపు

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని భీమాలింగం కత్వా నుండి ముద్దాపురం చెరువు వరకు గల నీటి కాలువలో గుర్రపు డెక్క ఆకు అధికంగా ఉండడంతో నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతుండడంతో ఆయా గ్రామాల రైతులు స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కి విన్నవించగా వెంటనే స్పందించి తన సొంత నిధుల నుండి రెండు హిటాచిలను కేటాయించి గుర్రపు డెక్క ఆకును తొలగించే పనులను శుక్రవారం ప్రారంభించినందుకు రైతులు పైళ్ల శేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సోలిపురం సాగర్ రెడ్డి, పెద్దిరెడ్డి ఉప్పల్ రెడ్డి, కీసర్ల రాంరెడ్డి, గరిసే నరసమ్మ నరసింహ, బోడ పట్ల భారతమ్మ జాన్ రెడ్డి, ఎంపీటీసీలు గూడూరు వెంకటరెడ్డి, సామ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గౌడ కులస్తులు ఐక్యంగా ఉద్యమించాలి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

కలుగీత వృత్తి రక్షణ కోసం గౌడ కులస్తులు ఐక్యంగా ఉద్యమించాలని జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని షారాజీపేటలో మాట్లాడుతూ నెక్లెస్ రోడ్ లోని నీరా వేదమృతాన్ని గౌడుల సంక్షేమ కోసం చేసిన ఒక మహత్తర కార్యక్రమాన్ని అర్ధ రహిత అయినటువంటి కొందరు బ్రాహ్మణ కులస్తులు చేస్తున్నటువంటి ఆరోపణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సీసా బాలరాజు. సుదగాని రాజయ్య. బంధారపు మధు. బండి రాజు. అరవిందు. సత్యానారాయణ .లక్ష్మణ్ .వీరస్వామి .ఉప్పలయ్య బిక్షపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని మాటూరు గ్రామానికి నూతన దుర్గ మాత ఆలయ నిర్మాణానికి 216 రూపాయల కొల్లూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చేస్తున్నటువంటి దాత గంగరాజు రామకృష్ణ శుక్రవారం నిర్మాణ కమిటీకి నగదు అందజేశారు అనంతరం గ్రామస్తులు రామకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న స్కైలాబ్ రెడ్డి .ఉప సర్పంచ్ నరేష్ గ్రామస్తులు లక్ష్మణ్ రెడ్డి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు..

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

- **41 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ**

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న కృషి ఎంతో అభినందనీయమని మండల పరిధిలోని పంతంగి, దేవాలమ్మనాగారం గ్రామాల సర్పంచ్‌లు బాతరాజు సత్యం, కల్లెం శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామ పరిధిలోని దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో 41 మంది పేద మెరిట్ విద్యార్థులకు 6 లక్షల 44వేల రూపాయల స్కాలర్‌షిప్పులను ఆ పరిశ్రమ డిప్యూటీ జనరల్ మేనేజర్ బాలకిశోర్‌తో కలిసి వారు పంపిణీచేశారు. ఈ సందర్భంగా పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దివీస్ పరిశ్రమ ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. విద్యార్థులు, పాఠశాలలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాటునందించాలనే ఉద్దేశంతోనే మెరిట్, పేద విద్యార్థులకు చాలా సంవత్సరాల నుండి స్కాలర్‌షిప్పులు అందజేయడం సంతోషకరమన్నారు. దివీస్ వారు పరిసర గ్రామాల



అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. దేవాలమ్మ నాగారం గ్రామ సర్పంచ్ కల్లెం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. దివీస్ వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలకు వరం అని కొనియాడారు. దివీస్ జీఎం బాలకిశోర్ మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. దివీస్ వారు అందిస్తున్న స్కాలర్‌షిప్పులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పరిశ్రమ, తల్లిదండ్రులు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు సీహెచ్.వీరయ్య, సాంబశివరావు, కె.శివప్రసాద్, బికెకె.చౌదరి, సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దదించేది బీఆర్ఎస్సే

- **కేసీఆర్ నాయత్వంలో పనిచేయడం గర్వంగా ఉంది**
- **నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

నవతెలంగాణ- రామన్నపేట

ప్రజావ్యతిరేక పాలన సాగిస్తూ, మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ ప్రజల మధ్య అంతరాల సృష్టిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్సేనని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండలానికి చెందిన 138 మంది లబ్దిదారులకు 1 కోటి 40 లక్షల విలువ గల కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కెసిఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలందరూ కోరుకుంటున్నారని ఆయన అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని ఆయన తెలిపారు. ప్రజలందరూ కేసీఆర్ కు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్



వలిగొండ ఆంజనేయులు, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, జడ్పిటిసి పున్న లక్ష్మి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నరసింహారెడ్డి, అంతటి పద్మ, కడమంచి సంధ్య, ముత్యాల సుజాత, కాటేపల్లి సిద్ధమ్మ, ఎంపీటీసీలు గొరిగే నరసింహ, గోగు పద్మ, దోమల సతీష్, గాదే పారిజాత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలి

- **ఇండియా మిషన్ హై స్కూల్ కరస్పాండెంట్ రేవా ఎస్ జూడ .**

నవ తెలంగాణ భువనగిరి రూరల్

మిషనరీ స్కూల్స్ సెలవుల ప్రకారంగా స్కూలు నడుపుతున్న పట్టించుకోకుండా ఏబీవీపీ కార్యకర్తలు పాఠశాలలోకి అక్రమంగా ప్రవేశించి, స్థానిక టీచర్లను, విద్యార్థులను బెదిరించి పాఠశాల బంధు చేయించిన వారిపై చట్టరీత కఠిన చర్యలు తీసుకోవాలని ఇండియా మిషన్ హై స్కూల్ కరస్పాండెంట్ రేవా ఎస్ జూడ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఏబీవీపీ కార్యకర్తల విషయంపై స్థానిక డీఈవో, ఎంఈఓ లకు ఫిర్యాదు చేసిన వారు చెప్పిన కూడా కార్యకర్తలు వినకుండా ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. గతంలో ఎంతో మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యా సంస్థను ప్రతిష్ట పాలు చేయడానికి ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాల విషయంలో ఏదైనా ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయలే తప్ప అక్రమంగా పాఠశాలల్లోకి ప్రవేశించి బెదిరించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి లలిత, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

నవతెలంగాణ -మోటకొండూర్



మండలంలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో బీఎస్పీ నాయకులు గంధమల్ల లింగస్వామి ,ఆడెపు ఉపేందర్ ఆధ్వర్యంలో బీసీ జనాభా దామాషా పరంగా బీసీ ల రిజర్వేషన్లు పెంచాలని కోటి సంతకాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డి గూడెం ఉపసర్పంచ్, బీసీ సంఘం నాయకులు శిగ అంజయ్య ,కొమ్మగాని భిక్షపతి ,జిల్లా మహిళ అధ్యక్షురాలిగా కొమ్ము సరిత ,అధ్యక్షులు కొమ్ము ప్రకాష్, గంధమల్ల నరేష్, వేముల యాదగిరి,రాంపల్లి కిషన్,ముస్తాల యాదగిరి,మొగిలిపాక రాములు,గంధమల్ల కిష్టయ్య పాల్గొన్నారు

నిరుపేదలకు ఇండ్లు పంపిణీచేయాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. .మండల కేంద్రంలో శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో ఇండ్లు లబ్దిదారులు సమావేశం జంగ సరళ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ జిల్లా పంపిణీలో జాప్యం తగదన్నారు. డీజిల్ ,పెట్రోల్ ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కైలాసం సంధ్య ,లక్ష్మీ పూలమ్మ, జాంగిర్ బి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు కేశబోయిన రాహుల్ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం గ్రామానికి వెళ్లి రాహుల్ భౌతిక కయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో డీసీఎంఎస్ మాజీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గోదాసు పృథ్వీరాజ్, అక్రం, కోట సుధాకర్, రచ్చ రమేష్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, వైద్యం సాయి, మేకల ముత్యాలు, వీరమల్లు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలు

నవతెలంగాణ - భువనగిరి

సంక్రాంతి పండుగ శుభవేళ యాదాద్రి భువనగిరి జిల్లా హాకీ అసోసియేషన్, భువనగిరి హాకీ అకాడమీ తెలంగాణ తరపునముగ్గుల పోటీలను శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల హాకీ మైదానంలో కోమటి రెడ్డి మోహన్ రెడ్డి అధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా జిల్లా కొండల్ రెడ్డి గారు కోశాధికారి ఇ. లావణ్య అధ్యక్షురాలు భువనగిరి ఇన్నర్ క్లబ్ పాల్గొన్నారు. కార్యదర్శి ఓవేస్ ఖాద్రీ ఈ కార్యక్రమానికి పర్యవేక్షించారు. క్రీడాకారులు సిద్ధు నాయక్, అబ్దుల్ వహీద్, ముజమ్మిల్, ముదస్సిర్ మరియు భానోతు, జుమిన్ పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన గుత్తా

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ మకర సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన కోరారు. తెలుగు ప్రజలందరు భోగి-సంక్రాంతి-కనుమ పండుగలను అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని తెలిపారు. ఈ మకర సంక్రాంతితో ప్రతి ఇంటిలో ఆనందాల సిరులు వెల్లువిరియాలని ఆకాంక్షించారు.

యాచకులకు అన్నదానం

నవతెలంగాణ-నల్లగొండ

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘంనల్లగొండ జిల్లా గౌరవ సలహాదారుడు వనం యాదగిరి 68వ జన్మదినోత్సవం సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలు శివ లీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లతీఫ్ సాహెబ్ ఈద్గా వద్ద అనాథలైన నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం నల్లగొండ జిల్లా కమిటీ నాయకులు వెంకటేశ్వర్ గౌడ్, బ్రహ్మాచారి, కృష్ణారెడ్డి, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ, వాలీబాల్ ,క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం మండలం యాదగిరిపల్లి గ్రామంలో కబడ్డీ, వాలీబాల్ ,క్రికెట్. పోటీలను జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దుండిగాల యాదమ్మ శ్రీనివాస్, ఉప సర్పం చ్ సుధాకర్, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, వార్డు మెంబర్ వీరేశం, ఎల్లయ్య, పెరమాల్ అంజయ్య, యార శ్రీను, కొండేటి రవి, కొండేటి వెంకన్న, కొండేటి నాగేంద్రబాబు, సీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత అన్నదానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పర్వేదుల గ్రామ పంచాయతీ ఆవాస గ్రామం సుద్దబాయి తండలో కొర్ర పూలునాయక్ తల్లి కొర్ర మరోనీ వయసు (62) అనారోగ్యంతో చనిపోవడంతో చూసేటందుకు వచ్చిన బంధువులకు బీజేపీ నాగార్జునసాగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి 200 మందికి సొంత ఖర్చులతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా నాగార్జునసాగర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పాల్తీ శంకర్ నాయక్, ఉప సర్పంచ్ రమావత్ బాబునాయక్, గరమవత్ డాన్ శ్రీను నాయక్, కొర్ర పూలు నాయక్, పాల్తీ లాలూ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాత నేరస్తులకి కౌన్సిలింగ్

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఎస్ఐ సైదాబాబు పాత నేరస్తులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. మను ముందు ఎలాంటి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడవద్దని, చట్టాన్ని గౌరవిస్తూ తమ నడవడికను మార్చుకోవాలని సూచించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన చట్టాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్ పాస్ మేళా

నవతెలంగాణ-నాగార్జునసాగర్

టీఎస్ఆర్టీసీ నల్లగొండ డిపో ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీలో వికలాంగుల బస్సు పాస్ మేళా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కర్ల అనుష శరత్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ల బ్రహ్మానందరెడ్డి వికలాంగుల అప్లికేషన్లను ఆర్టీసీ సిబ్బంది సిద్దుకి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ఆర్టీసీ అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకుని ఆర్టీసీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ఎం.ఎన్.కుమార్, పాపయ్య, ప్రవీణ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 డైరీని శుక్రవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ దిక్సూచిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఈ నూతన సంవత్సరంలో పోరాటాలు మరింత తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పానెం వెంకటరావు, జిల్లా కోశాధికారి దీ.వెంకన్న, వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి విశ్వనాథుల లెనిన్, ఎస్‌కే. మదర్, టి. వెంకన్న, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చందంపేట



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చందంపేట మండలం గన్నేర్లపల్లి గేట్ వద్ద నిర్వహించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు రమావత్ లాలు నాయక్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలలో ప్రతి ఒక్కరు రాణించాలన్నారు. రేపటి తరానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని చెప్పారు. ప్రతి ఒక్కరు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడాకారులకు, కళాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ సలహాదారుడు రమావత్ మోహన్‌కృష్ణ, లక్ష్మీపతి రాథోడ్, బొడ్డుపల్లి కృష్ణ, దేవా, కుమార్, సభావత్ శోభన్, రమేష్, మహమ్మద్ ఆఫ్రోజ్, విజయ్, వెంకట్, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-కేతపల్లి

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేతపల్లి మండల వ్యవసాయ అధికారి బీ.పురుషోత్తం చెప్పారు. పెద్దపల్లి మండలం భీమారం గ్రామంలో శుక్రవారం వరిలో పీఎస్‌బీ (భాస్వరాన్ని కరిగించే బాక్టీరియా) వాడకంతో ప్రయోజనాలు -సస్యారక్షణ చర్యలు తీసుకోవాలసిన జాగ్రత్త గురించి రైతులకు వివరించారు. భీమారం రైతువేదికలో ప్రస్తుతం యాసంగి వరిలో తీసుకోవలసిన చర్యలపైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఉమేష్, గ్రామ రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

ముగ్గులు వేయడంలో సాంకేతికత

నవతెలంగాణ-దేవరకొండ

ఇంటి ముందు ముగ్గులు వేయడంలో సాంకేతికత ఆధారపడి ఉందని సినీనటి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు కవిత అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. భారతీయ, హైందవ సాంప్రదాయానికి ముగ్గులు ప్రతిక అని, ప్రతి మహిళ ఇంటి ముందు ముగ్గులు వేసుకోవడం ప్రాచీన కాలం నుండి ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న మౌని రాములు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, ఉపాధ్యక్షులు అంకోరి నరసింహా, అసెంబ్లీ కన్వీనర్ ఏటీ. కృష్ణ, కౌన్సిలర్ పులిజాల లక్ష్మి, కాసుల శంకరయ్య, వలసని వెంకన్న, అర్ధం రమేష్, గుండాల అంజయ్య, జల్లా భాస్కర్, సహదేవులు, వసుకుల సుధాకర్, శ్రీను, మాధవి, నీలా ఇందిరా, గీతారాణి, సైదులు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వానపాములతో వర్మీ కంపోస్ట్‌కు కసరత్తు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

వానపాముల ఎరువు తయారుతో రైతులు చేయించేందుకు కసరత్తు చేస్తున్నారు అధిక దిగుబడులు సాధించేందుకు మండలంలోని రైతులు సేంద్రియ ఎరువులపై ప్రత్యేక దృష్టి సారించారు. సేంద్రియ వ్యర్థ పదార్థాల మీద ప్రత్యేకమైన వానపాముల్ని ప్రయోగించటము ద్వారా తయారు చేయబడే కంపోస్టు ఎరువునే వర్మి కంపోస్టు అంటారు. మామూలుగా తయారుచేసే కంపోస్టు కన్నా వర్మి కంపోస్టులో ఎన్నో సుగుణాలు ఉంటాయి . ముఖ్యంగా వర్మి కంపోస్టులో పోషక విలువలు ఎక్కువ. పశువుల ఎరువులో సరాసరిన నత్రజని, ఫాస్ఫేట్, పొటాష్ పోషకాలు వరుసగా 0.75, 0.17 మరియు 0.55 శాతం ఉండగా, వర్మి కంపోస్టులో సరాసరిన ఇవి 1.23 నుండి 2.40, 0.67 నుండి 1.93 మరియు 0.35 నుండి 0.63 శాతంగా వేసిన వ్యర్థ పదార్థంపై ఆధారపడి వుంటాయి.

ఇదే విధంగా వర్మి కంపోస్టులో సూక్ష్మపోషకాలు పశువుల ఎరువుకన్నా దాదాపు 50 శాతం అధికంగా వుంటాయి. వీటికి తోడు, వర్మి కంపోస్టులో పైరు ఎదుగుదలకు దోహదపడే ఎన్నో ఇతర సేంద్రియ రసాయనాలు ఉన్నాయి.

వర్మి కంపోస్టుకు అవసరమైనవి.

వానపాములు బొరియలు చేయని వానపాముల రకాలు,

సేంద్రియ వ్యర్థ పదార్థాల నుండి కంపోస్టు చేయడానికి పనికివస్తాయి. ఇవి 1. యూడ్రిలస్ యూజినే 2. అయిసీనియా పొయిటిడా 3. పెరియానిక్స్ ఎక్స్కవేటస్ 4. లంబ్రికస్ రుబెల్లస్, సేంద్రియ శేష వ్యర్థ పదార్థాలు:లి వ్యవసాయ ఉత్పత్తుల శేష వ్యర్థ పదార్థాలు, ముఖ్యంగా చెత్త, ఆకులు, పేడ, పండ్ల తొక్కలు, కూరగాయల వ్యర్థ పదార్థాలు వర్మి కంపోస్టు తయారీకి బాగా ఉపయోగపడతాయి.

ఇతర అవసరాలు వానపాములు తిన్నగా ఎండను తట్టుకోలేవు. కాబట్టి వాటి రక్షణ కొరకు తగిన నీడను కల్పించాలి. ఇందుకు గాను పందిరి వేయటానికి వరిగడ్డి, తాటి ఆకులు, పాతగోనె సంచులు, పాలిథీన్ సంచులను వినియోగించవచ్చు. పందిరి వెయ్యటం వల్ల వానపాములకు నీడనివ్వటమేకాక, ఎరువు నుండి తేమ తొందరగా ఆవిరై పోకుండా కాపాడుకోవచ్చు. అంతేకాక వర్షం తిన్నగా పడకు%శీ%డా రక్షించుకోవచ్చు. వరిగడ్డి లేదా పాత గోనె సంచులను వర్మి ఎరువు మీద పడి పోషకాలు నష్టపోకుండ కూడా కంపోస్టు బెడ్లపై కప్పటానికి ఉపయోగించవచ్చు. సమాంతరంగా 3 అడుగుల వెడల్పు ఉండేటట్లు మనకు వర్మి కంపోస్టు బెడ్లను



తయారుచెయ్యటం: భూమికి వీలైనంత పొడవున వర్మి కంపోస్టు బెడ్లను ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ బెడ్ అడుగు భాగం గట్టిగా ఉంటే మంచిది. శాశ్వతంగా ఏర్పాటుచేసే వాటిని సిమెంట్ తో గట్టిగా చెయ్యవచ్చు లేదా పేడను ఉపయోగించి గట్టి పర్చవచ్చు.

తయారీ విధానము ఇలా ఏర్పాటు చేసుకున్న నేలపై సుమారుగా (45 సెం.మీ.) రెండు అడుగుల ఎత్తు వరకు వర్మి కంపోస్టు చెయ్యాలనుకొంటున్న వ్యర్థ పదార్థాలను (చెత్త, ఆకులు, పేడ మున్నగునవి వెయ్యాలి. పేడ ఒక పొరగా తిరిగి వ్యర్థ పదార్థాలు, ఆపై పేడ రెండో పొరగా వేయాలి. వ్యర్థపదార్థాలు, పేడను వేసేటప్పుడు బెడ్డైన నీరు చల్లాలి. ఇలా రెండు నుండి మూడు వారాల వరకు నీరు చల్లుతుండాలి. ఇలా బాగా కుళ్ళిన బెడ్డపైన వానపాములను వదలాలి. వానపాములను వదిలేటప్పుడు బెడ్డు కదిలించి వదిలితే మంచిది. ఈ వానపాములు ఆహారాన్ని, తేమను వెదుక్కొంటూ లోపలికి వెళతాయి. ఇవి ప్రతి రోజు తమ బరువుకు తగ్గ ఆహారాన్ని తీసికొంటాయి. ప్రతి చదరపు మీటరుకు వెయ్యి వరకు వానపాములను వదలాల్సి

ఉంటుంది. బెడ్డైన పాత గోనె సంచులను గాని, వరిగడ్డిని పర్చాలి. ఇలా చెయ్యటం వలన తేమను కాపాడటమే కాక, వానపాములను కప్పలు, పక్షులు, చీమల నుండి రక్షణ కల్పించవచ్చు. వానపాములను వదిలిన బెడ్లపై ప్రతిరోజు పలుచగా నీరు చల్లుతుండాలి. ఈ విధంగా చెయ్యుటంవలన వ్యర్థ పదార్థాలను 60 నుండి 60 రోజుల్లో వర్మి కంపోస్టుగా తయారుచేసే వీలుంది.

బెడ్ నుండి వర్మి కంపోస్టును తీయటానికి 4 లేదా 5 రోజుల ముందు నీరు చల్లటం ఆపివెయ్యాలి. ఇలా చెయ్యటం వలన వానపాములు తేమను వెదుకుతూ లోపలికి వెళ్ళి అడుగుభాగానికి చేరతాయి. బెడ్డైన కప్పిన గోనె సంచులను లేదా వరిగడ్డిని తీసివెయ్యాలి. తరువాత ఎరువును శంఖాకారంగా చిన్న చిన్న కుప్పలుగా చెయ్యాలి. వానపాములు లేని ఎరువును 2-3 ఎమ్.ఎమ్ జల్లెడతో జల్లించి సంచుల్లో నింపి నీడ గల ప్రదేశంలో నిల్వ ఉంచుకోవాలి. జంతిలా చుట్టుకొని ఉన్న వానపాములను ఎరువు నుండి వేరు చేసి తిరిగి వర్మి కంపోస్టు తయారీకి వాడుకోవచ్చు.

ఎరువును తొలగించిన బెడ్డపైన వ్యర్థ పదార్థాలను 45 సెం.మీ. ఎత్తు వరకు పరచి మరల పైన చేసిన విధంగా కంపోస్టును తయారుచేసుకోవచ్చు. ఇలా సంవత్సరానికి 6 సార్ల వరకు వర్మి కంపోస్టును తయారుచేసే వీలుంది.

వర్మి కంపోస్టు తయారైనది లేనిది తెల్సుకోవడమెలా

వానపాములు వ్యర్థ పదార్థాలు తిన్న తరువాత వీటి విసర్జిత పదార్థమే మంచి ఎరువుగా మారుతుంది. ఎరువు తయారైన తరువాత వానపాములు అందులో . నిలవవు. అవి పైకి వచ్చి గోనె సంచులకు అతుక్కొని వుంటాయి. అంతేకాక ఎరువు లేకుండా గోధుమ రంగులో తెల్సుకోవటానికి ఇది గుర్తుగా భావించవచ్చు. ఈ దశలో టీ, కాఫీ పొడరులా కనిపిస్తుంది. వర్మి కంపోస్టు తయారైందని నీరు చల్లటం ఆపివేస్తే, వానపాములు తేమను వెతుక్కొంటూ అడుగు భాగానికి చేరుతాయి.

వర్మి కంపోస్టును రైతులు ఎకరాకు 8 నుండి 12 క్వింటాళ్ళ వరకు వివిధ పంటలకు వాడవచ్చు. పండ్ల తోటలకు కూడ బాగ ఉపకరిస్తుంది. ప్రతి చెట్టుకు 5 నుండి 10 కిలోల వరకు ఈ ఎరువును వెయ్యటం వల్ల మంచి ఫలితాలను సాధించవచ్చు. వర్మి కంపోస్టును సంవత్సరానికి ఒకటి లేదా రెండు సార్లు వాడవచ్చు. ఇప్పటికే వర్మి కంపోస్టు తయారుచేస్తున్న రైతుల నుండి అవసరమైన వానపాముల్ని కొనవచ్చు. వర్మి కంపోస్టు యూనిట్ పరిమాణాన్ని బట్టి మొదట కావలసినన్ని వానపాములను కొనాల్సి వుంటుంది. తరువాత ఇవే వృద్ధి చెందుతాయి.

వానపాముల ద్వారా వర్మి కంపోస్ట్ తయారుతో రైతులకు అధిక దిగుబడులు

మండల వ్యవసాయ అధికారిని పద్మజ

వానపాముల ద్వారా వర్మి కంపోస్టు తయారుతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చు. ఎరువుల వాడకం తగ్గుతుందలతో పెట్టుబడి తగ్గడంతో పాటు లాభదాయకంగా ఉంటుంది. కంపోస్టు ఎరువులు వాడకంపై మండలంలోని పలు గ్రామాలలో రైతుల ను కంపోస్టు ఎరువులు వానపాములతో తయారు చేసే విధంగా మెలకువలను నేర్పిస్తాం. రైతులు కంపోస్ట్ ఎరువు తయారకు ప్రాధాన్యత ఇవ్వాలి. పురుగు మందులు, ఎరువుల వాడకాన్ని తగ్గించాలి.



రిపోర్టర్ సురేందర్ మృతి బాధాకరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి





కొండమల్లేపల్లి ఆంధ్ర జ్యోతి విలేఖరి సంపంగి సురేందర్ మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే రమా రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు అనారోగ్యంతో ఆయన హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందడంతో మృతదేహాన్ని కొండమల్లేపల్లి ఆయన నివాసం వద్దకు తీసుకురాగా ఎమ్మెల్యే సురేందర్ ప్రాదివాదేహానికి పూల దండేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేందర్ గత కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి పత్రికలో విలేకరిగా పని చేస్తూ ఎన్నో సేవలు అందించారని వారి మృతి బాధాకరమని అన్నారు వీరి వెంట వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్ రైతుబంధు అధ్యక్షులు కేశాని లింగారెడ్డి జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్ మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు గంధం సురేష్ వస్కుల కాశయ్య అబ్బాన బోయిన శ్రీనివాస్ యాదవ్ కైసర్ ఖాన్ తేజ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడలు, ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-చిట్యాల

క్రీడలు యువతరంలో ఐక్యతను పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, డీవైయఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డీవైయఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడల పోటీలను శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి తగిన ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత ప్రభుతాలపై ఉందన్నారు. ఆనవాయితీగా ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించే యువజన, విద్యార్థి సంఘాల నాయకులను వారు అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల జండాను జిట్ట నగేష్ ఆవిష్కరించి, వాలీబాల్ పోటీలను ప్రారంభించగా, ముగ్గుల పోటీలను గ్రామ ఎంపీటీసీ మెంబరు దేశబోయిన స్వరూప నర్సింహ, మాజీ ఎంపీటీసీ మెంబరు దేశబోయిన సరస్వతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి శీను, నెలికంటి నర్సింహ, మామిడి రాములు, గడ్డం సత్తిరెడ్డి, అరూరి శంభయ్య, దేశబోయ్న లింగస్వామి, నరసింహ, అరూరి నర్సింహ, డివైయఫ్ఐ నాయకులు పంది నరేష్, గోలి సాయ్, విఘ్నేశ్, ఎస్ఎఫ్ఐ నాయకులు అరూరి పవన్, దండు పవన్, అంతటి ప్రకాష్, గుర్రం అరుణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-నకిరేకల్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను మాయమాటలతో మభ్యపెడుతూ మేక వన్నె పులిలా వ్యవహరిస్తున్నాడని పేర్కొన్నారు. చిరుమర్తి మాటలు విని బీఆర్ఎస్ పార్టీలో చేరవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న వారికి రాజకీయ భవిష్యత్తు లేక అసంతృప్తితో ఉన్నారని, కొత్తగా చేరుతున్న కాంగ్రెస్ నాయకులకు ఏలాంటి ప్రాధాన్యత ఇస్తారో అర్థం చేసుకోవచ్చన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా 93 వేల పైచిలుకు ఓట్లతో గెలిపించుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను మోసం చేసి బీఆర్ఎస్‌లో చేరిన చిరుమర్తి మాటలు వింటే రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న తాను మీ కష్ట, సుఖాలలో పాలుపంచుకుంటూ ఒకరిగా ఉంటానని స్పష్టం చేశారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

నవతెలంగాణ-దేవరకొండ



సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 77 మంది బాధితులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 33 లక్షల 65 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని అన్నారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి నుంచి వచ్చే సాయం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొండేటి మల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ రహతల్లి, శ్రీశైలంగౌడ్, శ్రీను, బొడ్డుపల్లి కృష్ణ, జయప్రకాష్, రామకృష్ణ, విటల్ రెడ్డి, కళ్యాణ్, ఈశ్వరయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడుగా రమేష్

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే (హెచ్ 143) అనుబంధ తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ (టీ ఈ ఎం జె యు) సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా రమణబోయిన రమేష్ ను నియమిస్తున్నట్లు జిల్లా కమిటీ తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన తుంగతుర్తి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

కనుమరుగవుతున్న సంక్రాంతి సంప్రదాయాలు

- జాడలేని గంగిరెద్దుల విన్యాసాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



సంక్రాంతి వస్తోందంటే పల్లెల్లో సందడి నెలకొంటుంది. ధనుర్మాస ప్రారంభం నుంచి అంటే నెలగంట పెట్టిన నాటినుంచి పల్లెల్లో ముందు పంటకోతల సందడి, ఆనక సంక్రాంతి సంబరాల ఏర్పాట్లు సందడి ఉంటుంది. చిన్నారులు భోగిపిడకలు, భోగి సందడి ఉంటే పల్లెల్లో రైతుల ముంగిట హరిదాసులు, గంగిరెద్దుల వాళ్లు, కొమ్మదాసర్లు, గంటాసాహెబ్‌లు, బుడబుక్కలవాళ్లు సందడి చేసి వారికి ఇవ్వాల్సిన తృణమో ఫణమో పొందుతూ కాలం గడుపుతారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు ముందుగా గుర్తొచ్చేది హరిదాసుల సంకీర్తలు,గంగిరెద్దుల విన్యాసాలతో పండుగ వాతావరణం నెలకొనేది ఇప్పుడు అవి కనుమరుగౌడంతో పల్లెల్లో సంక్రాంతి పండుగ కల తప్పిందనే చెప్పాలి. కాళ్లకు గజ్జలు, తలపై అక్షయపాత్ర, ఒక చేతిలో చిడతలు, మరో చేతిలో తుంబరతో సంక్రాంతి పండుగ వేళ హరిదాసులు పల్లెల్లో హరినామ సంకీర్తనతో ప్రజలను ఆనందపరుస్తారు. ఇది తెలుగు సంప్రదాయం. రామాయణం, మహాభారతంలోని శ్లోకాలు, ప్రధాన ఘట్టాలను వివరించడం హరిదాసుల ప్రత్యేకత. ప్రజలకు అక్షయపాత్రలో బియ్యం, కూరగాయలు, డబ్బులను వేసి హరిదాసుడి ఆశీర్వాదం పొందుతారు. అలాగే సంక్రాంతి పండుగ అంటే గుర్తొచ్చేది గంగిరెద్దుల విన్యాసం. డూడూ బసవన్నలు చేసే విన్యాసాలు చూపరులను కట్టిపడవేస్తాయి. ప్రస్తుతం ప్రతికూల పరిస్థితులు ఉండడంతో గ్రామాల్లో గంగిరెద్దుల ఆట కూడా కన్పించడం లేదు. పూర్వ కాలంలో చేలలో ధాన్యం పంట సిరులుగా వచ్చేది. హరినామ సంకీర్తననతో హరిదాసులు, డూడూ బసవన్నలు వచ్చేవారు. రానురాను ఆదరణ తగ్గిపోయింది. అక్కడక్కడా కొందరు దర్శనం ఇస్తున్నారే తప్ప దాదాపు వారి జాడ కూడా లేదు.

హరిదాసులు...

హరిలో రంగహరి అంటూ విష్ణునామస్మరణ చేస్తూ గ్రామాలలో సందడి చేసే హరిదాసులు నెత్తిపై పాత్రతో చిడతలతో సందడి చేస్తూ పాటలు పాడుతూ వెళ్తుంటారు. వీరు ఎవరినీ దేహీ అని అడగరు. వారిపై దయతలచి భక్తితో ఇస్తే ఆగి తీసుకుంటారు. పల్లెల్లో వీరిని ఆదరించి వీరికి ఎంతోకొంత ఇచ్చి పండగను జరుపుతారు. పండగ అయ్యాక కూడా వీరికి భోజనాలు పెట్టి పలు దానాలు చేస్తుంటారు.

గంగిరెద్దుల సందడి....

సంక్రాంతి పండగకుముందు నుంచి పల్లెల్లో గంగిరెద్దుల సందడి ఉంటుంది. పాటలు పాడుతూ అమ్మగారికి దండం పెట్టు.. అయ్యగారికి దండంపెట్టు అంటూ గంగిరెద్దులు ఆడించేవారు వస్తుంటారు. వీరికి తమకు పండే ధాన్యం, పంటలు ఇచ్చి గంగిరెద్దులు అంటే ఈ ప్రాంతంలో సింహాచలం సింహాద్రప్పన్న అనే నమ్మకంతో వాటిని ప్రసన్నం చేసుకుంటారు. వీరికి పల్లెల్లో ఆదరణ నేటికీ ఉంది. వివాహం అయ్యాక దండలు, బట్టలు వీరికి ఇచ్చి దానం చేస్తే పుణ్యం వస్తుందని ఈ ప్రాంతాలలో భావన నెలకొంది.

గిరిజన రిజర్వేషన్ పెంపు అడ్డుకునే కుట్ర

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌ను 6 నుండి 10 శాతం పెంచగా కొన్ని వర్గాలు అడ్డుకొని తగ్గించే కుట్ర చేస్తున్నారని ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, బంజారా సంఘం జిల్లా నాయకులు, నీటి సంఘం మాజీ చైర్మెన్ దానావత్ జానియా నాయక్, బీఎంపీ రాష్ట్ర నాయకులు దానవత్ నీలకంఠం నాయక్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో పోరాట ఫలితంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ సాధిస్తే కొన్ని వర్గాలు కావాలని కుట్ర పన్ని రిజర్వేషన్ తగ్గించాలని కోర్టులో పిటిషన్ వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 1986లో 4 నాలుగు శాతం ఉన్న రిజర్వేషన్ ను ఆనాటి 1981 జనాభా ప్రకారం పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం 2021 జనాభా ప్రకారం గిరిజనులోని 34 కులాల జనాభా ఆధారంగా రిజర్వేషన్‌ను 10 శాతం పెంచారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. గిరిజన వర్గాలలో అశాంతిని అలజడిని సృష్టించేందుకు కొందరు కావాలని కుట్ర చేస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్ పంపు పై వేసిన కేసును ఉపసంహరించుకోకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. రిజర్వేషన్ పెంపు వల్ల కొన్ని వర్గాలకే మేలు జరుగుతుందనేది అపోహ మాత్రమేనని అన్నారు. ఆదివాసి ప్రాంతాలలో 100 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు వాళ్ళకే కల్పించబడుతుందని విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఇప్పటికైనా గిరిజనులలోని అన్ని కులాలు ఐక్యంగా ఉండి పెరిగిన రిజర్వేషన్ ను అమలు జరిగేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో బంజారా సంఘం నాయకులు శంకర్ నాయక్, లింగ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరించిన విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఎన్జీ కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాల, గ్రంథాలయ సమాచార శాస్త్రం ఆధ్వర్యంలో పరిశోధన వ్యాసాలతో, జాతీయ సదస్సులో వచ్చిన రీసెర్చ్ పేపర్స్, ఎలక్ట్రానిక్ బుక్, ఐఎస్‌బీఎన్‌తో ఉన్న ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా అనే పుస్తకాన్ని విద్యశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ శుక్రవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్‌శ్యామ్ మాట్లాడుతూ దాదాపుగా 28 రీసెర్చ్ పేపర్లు, వివిధ రాష్ట్రాల ఉన్నత విద్య గ్రంథ పాలకులు, అధ్యాపకులు, పరిశోధకులు, ఉన్నత విద్య, గ్రంథాలయాల అభివృద్ధి, నూతన విద్యా విధానం-2020పైన వ్యాసాలు పుస్తకంలో ప్రచురించారని తెలియజేశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ యాదగిరి, బుక్ ఎడిటోరియల్ మెంబర్, లైబ్రరీయన్ డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్, డాక్టర్ రవికుమార్, సెక్రటరీ తెలంగాణ గ్రంథాలయ సంఘం, లైబ్రేరియన్ గవర్నమెంట్ సిటీ కళాశాల సుంకరి రాజారాం, నల్లగొండ ప్రభుత్వ మహిళా కళాశాల లైబ్రరీయన్ ముస్తఫా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథ పాలకులు నాగరాజు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండలంలోని వసంతాపురం, పాతగోల్ తండా గ్రామపంచాయతీ ఆవరణలో ఎస్బీఐ సౌజన్యంతో విడ్స్ నిర్వహణలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆర్థిక అక్షరాస్యత వల్ల కలిగే ప్రయోజనాలను, బ్యాంకులో అందిస్తున్న సేవలను గురించి వివరించారు. పొదుపు ద్వారా లబ్ధి పొందడం, బ్యాంకు నుండి మంజూరయ్యే పథకాలు, జన్ ధన్ యోజన, కేవైసీ, ఏటీఎం వినియోగం ప్రధాన మంత్రి జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, రూపీ కార్డు వినియోగం ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వసంతాపురం సర్పంచ్ శ్రీనివాసరావు, పాతగోల్ తండా సర్పంచ్ నాగార్జుననాయక్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మి, స్వాతి, చిలుముల అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జయలో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జయ ఒలంపియాడ్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ప్రాంగణాన్ని రంగుల ముగ్గులతో అలంకరించారు. పోటీలో 100 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. పోటీ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బి. జ్యోతి, జె. పద్మ, ప్రదానోపాద్యాయులు చిలువేరు వేణు లు మాట్లాడుతూ విద్యార్థులకు చదువులు ఆటపాటలే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతల గురించి తెలుసుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేతిపంపులను గాలికి వదిలేయొద్దు

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని మారుమూల గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి తప్పడం లేదు. 22 గ్రామపంచాయతీలను మిషన్ భగీరథ పైపులు శుక్రవారం ఫిట్ చేశారు. కానీ నీటి సరఫరా ఎప్పుడు అస్తవ్యస్తంగా ఉంటుందని ఎంపీపీ గోపాల్ నాయక్ వాపోయారు. సర్పంచులకు , మండల ప్రజాప్రతినిధులకు, అధికారులతో ప్రజలు మిషన్ భగీరథ నీరు రావడంలేదని, పైపులైన్లు పగిలాయని అనునిత్యం చెప్తూనే ఉన్నారు. సుదీర్ఘకాలంగా గ్రామాల్లో ఉన్న చేతిపంపులకు మరమతులు చేయించాలని, వీటి ద్వారా ప్రత్యామ్నాయ పరిష్కారం దొరుకుతుందని వాపోతున్నారు. మీగడం పహాడ్ తండ లో ఇదే సమస్యకు, మండల పరిషత్ నిధులు మంజూరు చేసి, ఓ చేతి పంపు క్రొత్త పరికరాలు అమర్చి నీటి సమస్యను తీర్చారు. అన్ని గ్రామాల్లో ఇలానే మరమ్మతులు చేయాలని, మిషన్ భగీరథని నమ్మడం కన్నా, విరివిగా ఉన్న చేతిపంపులను గ్రామాల్లో వినియోగంలోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర మహాసభలకు తరలిన టీఎస్ యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ - తిరుమలగిరి

హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలకు ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ మండల శాఖ అధ్యక్షులు సోమయ్య ,జిల్లా కార్యదర్శి ఎస్ సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి వి ఎల్ ఎన్ చార్యులు, బి. మహేష్, జనగామ జిల్లా కార్యదర్శి వెంకటాద్రి , కొటి వెంకటయ్య, శ్రీనివాస్, వేణు, నాగారం మండల శాఖ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి నాగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవుని ప్రేమ మందిరం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని అనంతరం గ్రామానికి చెందిన దేవుని ప్రేమ మందిరం చర్చిలో శుక్రవారం చర్చికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్థానిక పాస్టర్ పాస్టర్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు పేరాల రాజారత్నంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నూతన ఉత్తేజంతో ముందుకు వెళ్లాలని, ఏసుక్రీస్తు దయతో సంవత్సరం చివరి వరకు అందరూ సంతోషంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస మైనారిటీ మండల సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్, వార్డు సభ్యులు నీలకంఠం జానకిరాములు, జింకల నాగార్జున, చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొక్కిరేణిలో సభ్యత క్యాంపెయిన్

నవతెలంగాణ-మునగాల

మండల పరధిలోని కొక్కిరేణి గ్రామం లో శుక్రవారం ప్రజా సభ్యత్వాల క్యాంపెయిన్ నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రారం బించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై రాజ కీయాలకతీతంగా ప్రజలు ప్రజా సంఘా ల్లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి నందిగామ సైదులు మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య వ్యకాస మండల ఉపాధ్యక్షులు ములకలపల్లి సైదులు, రైతు సంఘం గ్రామ కార్యదర్శి రావులపెంట వెంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టెపు చిన్న సైదులు, ఇంటూరి హుస్సేన్ ములకలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి, వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ ఫోటో వర్క్ షాపులో మండల వాసికి ప్రథమ బహుమతి

నవతెలంగాణ-పెన్ పహాడ్



హుస్సేన్ ఖాన్ 5వ నేషనల్ లెవెల్ వర్క్ షాప్ జనవరి 7,8,9వ తేదీలలో అరకు, ఒడిస్సా మల్కానగిరి జిల్లాలలోని పలు మారుమూల గ్రామాల్లో బొండస్ నాగరిక వారి జీవన విధానం శైలిపై మూడు రోజుల పాటు జరిగిన జాతీయస్థాయి వర్క్ షాప్‌లో అన్ని రాష్ట్రాల నుండి ప్రముఖ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ ఫ్యాకల్టీ ఆర్గనైజర్ ప్రముఖ ఫోటోగ్రాఫర్ హుస్సేన్‌ఖాన్ అధ్వర్యంలో నిర్వహించగా స్పాట్ ఫోటో కాంపిటేషన్‌లో పాల్గొన్న మండలంలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన వాస శ్రీనివాస్‌కు జాతీయస్థాయి ప్రథమ అవార్డు దక్కింది. కాగా ఈ అవార్డును ప్రముఖ ఫోటో గ్రాఫర్ హుస్సేన్ ఖాన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వాస శ్రీనివాస్‌కు సూర్యాపేట జిల్లా ఫోటో అసోసియేషన్, గ్రామ ప్రజలు, స్నేహితులు, అభినందనలు తెలిపారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ -అర్వపల్లి

అంగన్వాడి సెంటర్లలోని పౌష్టికాహారాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలో తిమ్మాపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు అన్నప్రాసన అక్షరం అభ్యాసన కార్యక్రమం నిర్వహించారు. కిషోర్ బాలికలకు సంక్రాంతి సందర్భంగా ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బొడ్డు పరమేశ్వరి రాధ అరుణ శివరంజని రమణ జ్యోతి కవిత రేణుక నాగమణి మాణిక్య లింగమ్మ బుభా ధనలక్ష్మి విజయలక్ష్మి యశోద విజయ సుజాత సునీత ఆయాలు యశోద మమత తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ,జెడ్పీ చైర్ పర్సన్ దంపతులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి శాసనసభ్యులు .గాదరి కిశోర్ కుమార్-కమల , జెడ్పిచైర్పర్సన్ శ్ గుజ్జ దీపిక యుగంధర్ రావు దంపతులు శుక్రవారం ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలని అదే విధంగా దేశ రాజకీయాల్లో కేసిఆర్ వేస్తున్న ప్రతి అడుగు విజయం సాధించాలని ప్రార్థించారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -తుంగతుర్తి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ నాగు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తూర్పుగూడెం గ్రామ సర్పంచ్ గుజ్జ పూలమ్మ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం సన్నాహక సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో హెచ్ ఈ ఓ సముద్రాలు సూరి, ఎం ఎల్ హెచ్ పి లు డాక్టర్ వాసవి, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, చారి,యాదగిరి, డీఈవో లు సద్యారాణి, స్రవంతి, ఏఎన్ఎం లు భారతి, జయ్యమ్మ శైలజ, స్వర్ణలత,గ్రామ కార్యదర్శులు నవీన్ కుమార్, ఒంటెద్దు భీమారెడ్డి, గుండగాని మహేందర్, రాఘవరెడ్డి,సునీత, ఎల్లమ్మ సుకన్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఅర్ఎస్ సభను విజయవంతం చేయండి

నవ తెలంగాణ - మద్దిరాల

ఈ నెల 18 న ఖమ్మం లో జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా రైతు బందు సమితి అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రం లోని ఆ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మండలం నుండి బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లే విధంగా ముఖ్య కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి, గ్రంధాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్ రావు, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సూరినేని నర్సింహ్మా రావు,జిల్లా నాయకులు కన్న వీరన్న గౌడ్, సర్పంచ్ లు వల్లపు యాకయ్య , వెలుగు వెంకన్న, ఎంపీటీసీలు శిరం శెట్టి వెంకన్న, మండల ప్రచార కార్యదర్శి వడ్డాణం మధుసూదన్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లు కళింగ రెడ్డి, గంగవేల్లి నర్సింహ్మా రావు, మారెల్లి యాకయ్య, బద్దం అమృతా రెడ్డి, రేసు వెంకన్న, నర్సింగ్ కోమరయ్య, ఫరీద్, జలెందర్ , మండల నాయకులు పాతురి లింగారెడ్డి, జీలకర చంద్రమౌళి, సురారపు రాజు, బుక్యా వీరన్న ,యల్లు శివా రెడ్డి, నవిలే మల్సూర్, మల్లాల నర్సయ్య,చామకూరి నాగరాజు, భూతం రవిందర్, నల్ల మధు, పాలబిందెల శ్రీను, , బండి శేఖర్, రాంపాక నాగరాజు, సతీశ్, మురళి, బొందెకోల విజయ్ ,నాగేల్లి రాములు, నగేష్ , తదితరులు పాల్గొన్నారు.

దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

నవతెలంగాణ -మోతే

నిజామాబాద్ జిల్లా కోటగిరి జడ్పీహెచ్ఎస్ పాఠశాల టీచర్ మల్లికార్జున పై జరిగిన దాడి అమానుషమని దాడికి పాల్పడిన గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలనిసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు వినాయక చవితి పండుగకు చందా ఇవ్వటానికి నిరాకరించాడని నెపంతో ఉపాధ్యాయు నీ అవమానించి దాడి చేయడాని ప్రజలు ప్రజా సంఘాలు ప్రజాతంత్ర వాదులు రాజకీయ పార్టీల నాయకులు ముక్తికంఠముతో ఖండించాలని కోరారు భారత రాజ్యాంగంలో బిఆర్ అంబేద్కర్ బావ స్వేచ్ఛ ప్రకటన స్వేచ్ఛనుందిస్తున్న ప్రాథమిక హక్కు ఆర్టికల్ 19 కామ ఒకటిని అటంకం కలిగించే విధానాలను ఖండిస్తున్నామన్నారు వ్యక్తిగత స్వేచ్ఛకు విఘాతం కలిగించే మతోన్మాద లు దాడులు చేయటం సమంజసం కాదన్నారు మరోపక్క కులం పేరుతో దూషిస్తూ బలవంతంగా గుడిలో బొట్టు పెట్టించి తిప్పినాగరిక చర్యలకు పాల్పడిన ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాద చర్యలు దుర్మార్గమైనవి రాజ్యాంగ వ్యతిరేకమైన వి అని ఆయన ఖండించారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని కల్మల చెరువు, రాయినిగూడెం గ్రామాలలో ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజిగౌడ్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్దూరు సందీప్, మాజీ సర్పంచ్ గుండు గురవమ్మగురవయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు శంబయ్య, మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, వార్డ్ సభ్యుడు అమరవరపు ప్రేమ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు ఓర్సు నాగరాజు, గుండ్ల రమ్యఅనిల్ రెడ్డి, అమరవరపు రమణ, నాగేష్, నట్టే శ్రీదేవి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

మాధవరంలో ముగ్గుల పోటీలు

మునగాల : తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ముగ్గుల పోటీలు ప్రతీకలని వాసవీ క్లబ్ డిస్టిక్ గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తి అన్నారు. శుక్రవారం మాధవరం గ్రామంలో వాసవీ క్లబ్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పండుగలో సంస్కృతితో పాటు శాస్త్రీయత దాగి ఉంటుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు ప్రతీకలు అన్నారు. పోటీలలో పాల్గొన్న 50మంది మహిళలకు నిర్వాహకులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు శ్రీనివాసరావు, వాసవి క్లబ్ డిస్టిక్ ఫస్ట్ లేడీ వంగవీటి శ్రీలక్ష్మీ వంగవీటి లోకేష్, అధ్యక్షులు కాపర్తి మణికంఠకుమార్, కార్యదర్శి చెక్క కిషోర్, కోశాధికారి అర్వపల్లి రామారావు, ఫ్యామిలీ క్లబ్ అధ్యక్షురాలు తోట రమాదేవి, వనిత క్లబ్ అధ్యక్షురాలు అర్వాపల్లి పద్మ, వజ్రపు మణిదీప్, కందిబండ కళావతి, వజ్రపు వెంకటేశ్వర్లు, ఉపేందర్, తదితరులున్నారు.

ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

ఉపాధ్యాయుడు మల్లికార్జునపై దాడి చేసిన వ్యక్తులపై ప్రభుత్వం స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బహుజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. మనిషిని మనిషిగా చూడలేని మనుధర్మశాస్త్రం ఆ దిశగా మనువాదులు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈనెల రెండవ తేదీన నిజామాబాద్ జిల్లా కోటగిరిలో దళిత ఉపాధ్యాయుడు మల్లికార్జునపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎంప్లాయిస్ యూనియన్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు లింగంపల్లి మధు, కంబాలపల్లి వెంకటయ్య, ఎర్ర ఆంజనేయులు, ముదిగొండ ఎల్లేష్ ,రవీంద్ర నాయక్, కామోజు వినయ్, రేవల్లి ముత్యాలు, రమేష్, శ్రీనివాస్, శ్రీరామదాసు వెంకటాచారి, నేతల అంజయ్య, కెసియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వేదామృతం పేరు పెడితే కించపరిచినట్లు ఎలా అవుతుంది

నవతెలంగాణ-చింతపల్లి



స్వచ్ఛమైన ప్రకృతి పానీయం మీరాకు వేదామృతం పేరు పెడితే కించ పరిచినట్లు ఎలా అవుతుందని గౌడ కళ్ళ గీత కార్మికుల సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ ఎక్స్ రోడ్ పై ధర్నా నిర్వహించి, సర్దార్ సర్వాయి పాపయ్యగౌడ్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జితో సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘాలు ఇలాంటి వ్యతిరేకమైన ఆలోచనలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకృతి సిద్ధంగా ఈత తాటి చెట్లనుండి సూర్య రష్మీ పడకముందే తీసే స్వచ్ఛమైన పానీయం నీరా అని స్పష్టం చేశారు. కొన్ని బ్రాహ్మణ సంఘాలు దీన్ని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. వేదామృతం అనే పదం వాడకూడదని వారు చెప్పడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి వ్యతిరేకమైన ఆలోచనలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనంతల వెంకటయ్యగౌడ్, కన్వీనర్ అనంతుల జంగయ్య గౌడ్, కుర్మేడు గ్రామశాఖ అధ్యక్షులు రవిగౌడ్, స్థానిక ఎంపీటీసీ శ్వేతా శ్రీశైలంగౌడ్, గండు శీను గౌడ్, పందుల యాదయ్యగౌడ్, ఉమ్మాపురం సర్పంచ్ కె సత్తయ్య గౌడ్, గౌని రమేష్ గౌడ్, అనంతల రామకృష్ణ గౌడ్, గౌని రాములుగౌడ్, నవతెలంగాణ రిపోర్టర్ జెల్ల నరసింహగౌడ్, ముద్దం శేఖర్ గౌడ్, అనంతుల వెంకటయ్య గౌడ్, కాసాని నరసింహ, మదర్ గౌడ్, గజ్జ అనిల్ గౌడ్, అనంతుల నాగరాజు గౌడ్, అనంతల పవన్ గౌడ్, అల్వాల రాజు గౌడ్, ఇంద్రకంటి మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-చండూర్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగుని వృద్ధులు, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళవెంకన్న కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ పట్టణంలో ఈనెల 18 నుండి కంటి వెలుగు కార్యక్రమం మొదలవుతుందన్నారు. మున్సిపల్ కమీషనర్ డాక్టర్ ఎస్.వెంకట మణికరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో కౌన్సిలర్స్ అన్నెపర్తి శేఖర్, కున్‌రెడ్డి యాదయ్య, తోకల వెంకన్న, గుంటి వెంకటేశం, కో-ఆప్షన్ సభ్యులు రవిరాల నగేష్, మేనేజర్ ప్రభాకర్, మెడికల్ ఆఫీసర్ రాజు, ఆర్.ఐ. అరుణకుమారి, టీఎంసీ సరిత, ఈఈ ఎమ్. అరవింద్‌రెడ్డి, కార్యాలయ వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో విలేకరి మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండలంలో గత కొన్ని ఏండ్లగా ఆంధ్రజ్యోతి విలేకరిగా విధులు నిర్వహిస్తున్న సంపెంగల సురేందర్ (50) గురువారం రాత్రి ఒకసారిగా అనారోగ్యానికి గురి కావడంతో దేవరకొండ ఆస్పత్రికి తరలించగా అతని పరిస్థితి బాగా లేకపోవడంతో అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్స నిర్వహిస్తుండగా శుక్రవారం ఉదయం మృతి చెందినట్టు వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తెలిపారు. ఈ సందర్భంగా సురెందర్ మరణ వార్త కొండమల్లేపల్లిలో తెలవడంతో మండల పరిధిలోని ఉన్న ఆయా గ్రామాల, మండల ప్రజాప్రతినిధులు అధికారులు, తోటి మిత్రులు సురేందర్ మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. హైదరాబాదులో సురేందర్ మరణ వార్త తెలుసుకున్న కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి హాస్పిటల్ వద్దకు చేరుకొని సురేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంబులెన్స్‌లో సురేందర్ మృతదేహాన్ని కొండమల్లేపల్లికి తీసుకువచ్చి రేపు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటమి ఖాయం

నవ తెలంగాణ-సూర్యాపేట

వచ్చే ఎన్నికల్లో బిజెపి,బిఆర్ఎస్ కు ఓటమి ఖాయం అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో 2,7,22,23,24 వార్డుల నుండి యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు ఫారూఖ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో మత కుల ప్రాంత విద్వేషాలను రెచ్చగొడుతూ విభజన రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. భారతదేశాన్ని ఒక్కటిగా ఉంచాలన్న ధ్యేయంతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 3600 కిలోమీటర్ల పాదయాత్ర రాహుల్ గాంధీ చేపట్టాడని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 400 కోట్లకు పైగా జిల్లాలో అవినీతి జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఓటమి ఖాయమని అన్నారు. భయంతో కాంగ్రెస్ నాయకులను కొనుగోలు బేరాలు ఆడుతున్నాడన్నాడని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీనాయకులను సూర్యాపేటలో ఓడగొట్టి ఆటోలో తుంగతుర్తి పంపించడం ఖాయమన్నారు . 2014 ఎన్నికల్లోనే సూర్యాపేటలో బీజేపీ నాయకునికి చివరి ఎన్నికలు అయిపోయాయని తలకిందులుగా తపస్సు చేసిన బిజెపి అభ్యర్థిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో జిల్లాలో ప్రజలు ఎప్పుడో విఆర్ఎస్ ఇచ్చారని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారన్నారు .ఈనెల 18 నుంచి హాత్ సే హాత్ జోడు యాత్ర కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.